



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 277 | ది. 11-1-2025 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## పవన్ కు టీటీడీ ఛైర్మన్ కౌంటర్



**తిరుపతి,జనవరి 10 (వార్తాప్రభ) :** డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు కౌంటర్ ఇచ్చారు. తిరుపతి ఘటనలో బాధితులకు టీటీడీ ఛైర్మన్ సహా అందరూ క్షమాపణలు చెప్పాలని పవన్ తెలిపారు. దీనిపై బీఆర్ నాయుడు మాట్లాడుతూ.. "ఎవరో ఏదో మాట్లాడితే దానిపై స్పందించాల్సిన అవసరం లేదు. క్షమాపణలు చెప్పడంలో తప్పులేదు కానీ.. చెప్పినంత మాత్రనా పోయిన ప్రాణాలు తిరిగిరావు కదా" అని పేర్కొన్నారు.

# రాష్ట్రాన్ని పునర్‌నిర్మిస్తాం - నిర్మాణరంగాన్ని నిలబెడతాం

- అందుకోసమే ఉచిత ఇసుక పాలసీ
- రియల్ ఎస్టేట్ బాగున్న చోటే సంపద సృష్టి
- గత ప్రభుత్వంలో నిర్మాణరంగం అడ్రస్ లేదు
- టీడీఆర్ బాండ్ల దోషుల్ని శిక్షిస్తాం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- గుంటూరులో నరెడ్కో ప్రాపర్టీ షోను ప్రారంభించిన సీఎం







**గుంటూరు, జనవరి 10 (వార్తాప్రభ) :** 'బిల్డ్ ఏపీ నినాదంతో ముందుకెళ్తున్నాం. ఐదేళ్ల విధ్వంస పాలనలో పడకేసిన నిర్మాణ రంగాన్ని నిలబెట్టాలన్న ధ్యేయంతో ఉన్నాం. అందుకే నరెడ్కో ప్రాపర్టీ షో ప్రారంభ కార్యక్రమానికి వచ్చా. రాష్ట్రంలో నిర్మాణ రంగానికి మళ్లీ ఊపు రావాలని కోరుకుంటున్నాను. నిర్మాణం రంగాన్ని అభివృద్ధి చేయడానికి ముందుకొచ్చేవారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. యుద్ధప్రాతిపదికన సమస్యలు పరిష్కారిస్తాం' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. గుంటూరులోని చేబ్రోలు హనుమయ్య మైదానంలో ఏర్పాటు చేసిన నరెడ్కో ప్రాపర్టీ షోను సీఎం ప్రారంభించారు. అనంతరం బిల్డర్లను ఉద్దేశించి మాట్లాడారు.

**ఎటు చూసినా విధ్వంసం...అంధకారమే కనబడింది..** '7 నెలల క్రితం వరకూ నిర్వీర్యమైన రాష్ట్రాన్ని చూశాం. అన్ని వ్యవస్థలు పతనమయ్యాయి. నిర్మాణ రంగమైతే గత ఐదేళ్లు అడ్రస్ లేకుండా పోయింది. అందుకే ఎన్నికల్లో మమ్మల్ని ఆశీర్వదిస్తే అన్ని రంగాల్లో రాష్ట్రాభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చాం. ప్రజలు మమ్మల్ని నమ్మి 93 శాతం స్ట్రైక్ రేట్, 53 శాతం ఓట్లు వేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర పునర్నిర్మాణం ప్రారంభించాం. గత ఐదేళ్లు ఎటు చూసినా అంధకారం...విధ్వసమే కనబడింది. ఇప్పటికీ సమస్యలు ఉన్నాయి. మొన్ననే రాష్ట్ర చరిత్రలో లేని విధంగా ప్రధాని మోదీ రూ.2.8 లక్షల కోట్ల అభివృద్ధి పనులు, పెట్టుబడులకు శంకుస్థానలు, ప్రారంభోత్సవాలు చేశారు. బ్రాండ్ ఏపీ ఇమేజ్‌తో ఇప్పుడిప్పుడే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయి.

**వ్యవసాయం, పర్యాటకం ఊపందుకోవాలి..** 'రాష్ట్రానికి పరిశ్రమలు రావాలి, వ్యవసాయం లాభసాటి కావాలి, పర్యాటకం ఊపందుకోవాలి, సంపద పెరగాలి.. అప్పుడే రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందుతుంది. రాష్ట్రంలో 40 లక్షల కుటుంబాలు నిర్మాణ రంగంపై ఆధారపడ్డాయి. గత ఐదేళ్లు ఇసుక లభించక భవన నిర్మాణ రంగం కార్మికులకు సరైన ఉపాధి ఉండేది కాదు. మా ప్రభుత్వంలో ఉచిత ఇసుక విధానానికి శ్రీకారం చుట్టాం. ఇసుక కొరత లేకుండా చేశాం. ఎవరైనా ఇసుక లభ్యం కాకపోతే.. గట్టిగా అడిగే హక్కు ఈ ప్రభుత్వం ఇచ్చింది. నరెడ్కో సంస్థ అంచలంచెలుగా ఎదిగింది. రియలెస్టేట్ రంగం వాటా జీడీపీలో 7.3 శాతం ఉంది. 2047కు 20 శాతం పెరిగి, 5.8 ట్రిలియన్ డ్రాలర్లు ఆర్జిస్తుంది. అన్ని రంగాలు అభివృద్ధి చేస్తే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. నాగరిక సమాజంలో నిర్మాణం అనేది నిత్యం జరుగుతూనే ఉంటుంది. అమరావతి అభివృద్ధి జరిగి ఉంటే ఈ ప్రాంతం మరింత నిలదొక్కుకుని ఉండేది. కానీ ఐదేళ్లు నిర్వీర్యం చేసి రాష్ట్రంలో నిర్మాణాన్ని నిలదొక్క కోకుండా చేశారు. కూల్చివేతలతో భయభ్రాంతులకు గురి చేయడంతో నిర్మాణరంగం పూర్తిగా దెబ్బతింది. నిర్మాణ, అనుబంధ రంగాలకు ప్రాధాన్యం ఇచ్చాం. నా జీవితంలో ఎప్పుడూ చూడని విధంగా భూ సమస్యలు వస్తున్నాయి. అధికారాన్ని అడ్డం పెట్టుకుని రికార్డులు తారుమారు చేసి భూకబ్జాలకు పాల్పడ్డారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి ఇష్టానుసారంగా చేయాలని చూశారు. అందుకే అధికారంలోకి వచ్చాక రద్దు చేసి, యాంటీ ల్యాడ్ గ్రాబింగ్ యాక్ట్ తెచ్చాం.

**టీడీఆర్ బాండ్ల దోషుల్ని వదిలిపెట్టం..** 'టీడీఆర్ బాండ్లలో డబ్బులు తీసుకుంది ఒకరు... నష్టపోయింది ఇంకొకరు. దీన్ని కూడా గత పాలకులు అక్రమాలకు వాడుకున్నారు. అవినీతికి పాల్పడ్డవారిని వదలిపెట్టం... అమాయకుల్ని కాపాడతాం.. 7 నెలల్లో

- 2లో

# ప్రగతి పథం.. ప్రభుత్వ ప్రణాళికల అమలుపై అధ్యయనం

- ఆకట్టుకున్న స్టాళ్లు.. ఆసక్తిగా తిలకించిన ఉప ముఖ్యమంత్రివర్యులు
- ప్రభుత్వ పథకాల సమాచారం సమాహారంతో స్టాళ్ల ఏర్పాటు
- హరిదాసు కీర్తనలు ఆలకిస్తూ.. పిట్టలదొర కబుర్లు వింటూ..
- మత్స్య సంపద వివరాలు తెలుసుకున్న పవన్ కళ్యాణ్



పల్లె పండుగ వారోత్సవాల్లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్





**పిఠాపురం,జనవరి 10 (వార్తాప్రభ) :** ప్రభుత్వ పథకాల అమలు తీరుపై అధ్యయనం చేస్తూ.. ప్రభుత్వ శాఖల సమన్వయంతో వివిధ వర్గాల ప్రజలకు అందుతున్న సేవలపై పరిశీలన చేస్తూ.. అధికారులను అడిగి సందేహాల నివృత్తి చేసుకుంటూ ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకర్గ కేంద్రంలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో పాల్గొన్నారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల సమన్వయంతో నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబరాల్లో పాలుపంచుకున్నారు. హరిదాసు కీర్తనలు ఆస్వాదించారు. పిట్టల దొరల కోతలు, జంగమదేవరల జోస్యాన్ని ఆసక్తిగా ఆలకించారు. సంక్రాంతి పండుగ వేళ హరిదాసుకు బియ్యం వేసి మన సంస్కృతి, సంప్రదాయాలపై తనకున్న మక్కువను చాటుకున్నారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా వ్యవసాయశాఖ, పశుసంవర్ధకశాఖ, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, మత్స్య, జౌళి, గ్రంథాలయ, ఉద్యానవన, మహిళాశిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ప్రజలకు అందిస్తున్న సేవలపై ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆసక్తిగా తిలకించారు.

**ఆకట్టుకున్న మిల్లెట్ స్టాళ్లు..** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు డ్రోన్ల పని తీరు, సమీకృత వ్యవసాయ వల్ల లాభాలు, మిల్లెట్ సాగు విధానం, నిత్యం ఆదాయం ఇచ్చే ఏటీఎం మోడల్ వ్యవసాయం పొలంబడి, సేంద్రీయ ఎరువుల తయారీ, వినియోగం తదితర అంశాలపై అధ్యయనం చేశారు. సహజ సిద్ధంగా పండించిన చిరుధాన్యాలు ఈ స్టాల్ లో ఆకర్షణగా నిలిచాయి.

**పుంగనూరు ఆవు ప్రత్యేక ఆకర్షణ..** పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ లో రాయితీతో పాడి రైతులకు అందిస్తున్న మేత కటింగ్ యంత్రం వివరాలు పవన్ కళ్యాణ్ అడిగి తెలుసుకున్నారు. ఈ స్టాల్లో పందెం పుంజు, మేకలతోపాటు పుంగనూరు ఆవు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పశుగ్రాసం, వివిధ రకాల దాణాలను ఈ స్టాలో ప్రదర్శించారు. పట్టు పరిశ్రమ శాఖ స్టాల్లో సెరీ కల్చర్, పట్టు గూళ్ల పెంపకం తదితర అంశాలపై ఉప ముఖ్యమంత్రివర్యులు అధ్యయనం చేశారు.

**ఆలివ్ రిడ్లీ తాబేళ్ల మరణాలపై పవన్ కళ్యాణ్ ఆరా..** మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్లో సముద్రంలో లభించే వివిధ రకాల మత్స్య సంపదను ప్రదర్శించారు. పండుగొప్ప, టూనా, వంజరం లాంటి చేపలను శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆసక్తిగా తిలకించారు. మండ పీతలు, రొయ్యలలోని వివిధ రకాల వివరాలను ఆ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అటవీ శాఖ స్టాల్లో ఆలివ్ రిడ్లీ తాబేలుతో పాటు వివిధ రకాల పక్షుల నమూనాలను తిలకించారు. ఆలివ్ రిడ్లీ తాబేళ్ల మరణాలకు కారణాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. కోరంగి అభయారణ్యంలో వన్య ప్రాణుల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలపైనా ఆరా తీశారు. ఉద్యాన శాఖ స్టాల్లో వివిధ రకాల పండ్లు, కూరగాయలతో పాటు సూక్ష్మ సేద్యం, బిందు, తుంపర సేద్యం, ఆయిల్ పామ్ విస్తరణ వివరాలు తెలుసుకున్నారు. సమగ్ర ఉద్యాన అభివృద్ధి మిషన్ కింద తుంపర సేద్యం పరికరాల మంజూరు పత్రాలను పిఠాపురం నియోజకవర్గానికి చెందిన ముగ్గురు రైతులకు అందజేశారు. సత్తి నరేష్, కిమిలి షర్మిళ, శ్రీమతి బత్తుల నారాయణమ్మలకు వీటిని అందించారు.

## సంక్రాంతి సినిమాల అదనపు షోలు.. ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

**అమరావతి,జనవరి 10 (వార్తాప్రభ) :** సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకులకు వినోదాన్ని పంచడానికి తెలుగు సినిమాలు సిద్ధమయ్యాయి. ఇప్పటికే రామ్‌చరణ్ 'గేమ్ ఛేంజర్' థియేటర్‌లో సందడి చేస్తుండగా, బాలకృష్ణ 'డాకు మహారాజ్' జనవరి 12న, వెంకటేశ్ 'సంక్రాంతికి వస్తున్నాం' జనవరి 14న విడుదల కానున్నాయి. ఈ క్రమంలో అదనపు షోలపై ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను సవరించింది. హైకోర్టు తీర్పు ఆధారంగా ఈ మేరకు మెమో విడుదల చేసింది. 'గేమ్ ఛేంజర్', 'డాకు మహారాజ్' సినిమా టికెట్ ధరల పెంపు, అదనపు షోలకు సంబంధించి వివరణ ఇచ్చింది. ఈ నెల 4న ఇచ్చిన మెమో కేవలం టికెట్ ధరలకు సంబంధించింది మాత్రమేనని స్పష్టం చేసింది. సరైన పోలీసు భద్రత లేకుండా థియేటర్లకు వచ్చే జనాన్ని నియంత్రించటం కష్టమని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల్లో పేర్కొన్న సంగతి తెలిసిందే. దీంతో ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు అర్ధరాత్రి 1 గంట, తెల్లవారుజామున 4 గంటలకు అదనపు షోలకు అనుమతి నిరాకరించింది. ఉత్తర్వుల ప్రకారం 10 రోజుల పాటు రోజుకు 5 షోలకు మించకుండా ప్రదర్శించుకోవాలని ఆదేశాలు జారీ చేసింది.

## ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ "వార్తాప్రభ" ప్రజల అభిమానిని పొందుతుంది..

- "వార్తాప్రభ" నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు



**మచిలీపట్నం,జనవరి 10 (వార్తాప్రభ) :** సంచలనానికి మారుపేరుగా, వాస్తవాలను ప్రజల ముందు ఉంచే పత్రిక గా గుర్తింపు పొందిన "వార్తా ప్రభ" దినపత్రిక నూతన క్యాలెండర్ ను కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు శుక్రవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు మాట్లాడుతూ పత్రికా రంగంలో నూతన వరవడితో ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేసే దినపత్రికలో "వార్తా ప్రభ" గుర్తింపు పొందిందన్నారు. ప్రతి విలేకరి తనదైన శైలిలో వాస్తవమైన వార్తలను ప్రచురించి సమాచారాన్ని అందించి ప్రజలలో చైతన్యం కలిగించాలని అన్నారు. ఇపుడే కాదు ఇకముందు కూడా పత్రిక రంగంలో ముఖ్యమైన వార్తలను ప్రజలకు అందించడానికి, సమాచారాన్ని ప్రజలకు తొందరగా చేరవేయడంలో ప్రముఖ పాత్ర పోషించేది పత్రికలేనని ఆయన అన్నారు. వార్తలతో పాటు చైతన్యం కలిగించే విషయాలను, అవగాహన కల్పించే కార్యక్రమాలకు పెద్దపీట వేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత సీనియర్ పాత్రికేయులు నందం రామారావు, రిపోర్టర్లు కాసాని గణేష్ కుమార్, కంచర్ల కృష్ణ ప్రసాద్, షరీఫ్ , వార్తా ప్రభ మచిలీపట్నం స్టాఫ్ రిపోర్టర్ బత్తుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ శాఖలకు ఆర్టీజీఎస్ సాంకేతిక సహకారం

- తద్వారా వాటి పనితీరు మెరుగుపరుద్దాం
- సీఎం ఆశయాలకనుగుణంగా పనిచేయాలి
- యూస్ కేసెస్‌ను త్వరితగతిన అమల్లోకి తీసుకొచ్చేలా పనిచేయండి
- త్వరలో అందుబాటులోకి వాట్సాప్ గవర్నెన్స్
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్



**అమరావతి,జనవరి 10 (వార్తాప్రభ) :** ప్రభుత్వంలో వివిధ శాఖలు తమ పనితీరు మెరుగుపరచుకోవడానికి వీలుగా రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) సాంకేతిక సహకారాన్ని అందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా ఈ సంస్థ పనిచేసి మెరుగైన ఫలితాలను సాధించాలని సూచించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రాన్ని ఆయన శుక్రవారం సందర్శించారు. ఆర్టీజీ శాఖ కార్యదర్శి సురేష్‌కుమార్, ఆర్టీజీఎస్ సీఈఓ కె. దినేష్ కుమార్‌లు సీఎస్ కు స్వాగతం పలికి ఆర్టీజీఎస్ చేపడుతున్న కార్యకలాపాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి విజయానంద్ మాట్లాడుతూ సాంకేతిక యుగంలో, ప్రభుత్వ శాఖలో మెరగైన ఫలితాలు రాబట్టడానికి అవకాశాలు అపారంగా ఉన్నాయని తెలిపారు. ఆర్టీజీఎస్ ను ప్రభుత్వంలో సాంకేతికపరంగా ఒక కటింగ్ ఎడ్జ్ గా ఉండాలనేది ముఖ్యమంత్రి ఆశయమన్నారు. తానుకూడా ఇకపైన ఆర్టీజీఎస్ కార్యకాలాలను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తానని చెప్పారు.

**త్వరలో వాట్సాప్ గవర్నెన్స్..** పౌరులకు ప్రభుత్వ సేవలను, పాలనను మరింత చేరువు చేయాలనే సదాశయంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వాట్సాప్ గవర్నెన్స్‌ను తీసుకురావాలని సంకల్పించారని విజయానంద్ తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్‌ను సంబంధించి పనులు ఎంతమేరకు వచ్చాయని ఆయన ఆర్టీజీఎస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. దీనిపై ఆర్టీజీఎస్ సీఈఓ దినేష్ కుమార్ మాట్లాడుతూ వాట్సాప్ గవర్నెన్స్‌కు సంబంధించి అన్ని అన్ని పనులు దాదాపుగా పూర్తి చేశామని చెప్పారు. దానికి సంబంధించి డెమోను సీఎస్ కు చూపించారు. 150 రకాల సేవలను ప్రజలకు దీని ద్వారా అందించడాని సిద్ధంగా ఉన్నామన్నారు. దాంతో పాటు ప్రజలు తమ ఫిర్యాదులు కూడా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా చేసే వీలు కల్పిస్తున్నామని చెప్పారు.

## స్వర్ణగిరి దేవాలయంలో భద్రతాలి ఏర్పాట్లను పరిశీలించిన రాచకొండ సిపి.



**ఎల్బీనగర్,జనవరి 10 (వార్తాప్రభ) :** ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు స్వర్ణగిరి దేవాలయాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశమున్నందున పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. సీసీ కెమెరాలు, ట్రాఫిక్ నియంత్రణ,వైద్య సదుపాయాల ఏర్పాట్లతోపాటు భక్తుల సౌక ర్యార్థం అన్ని విభాగాలు సమన్వయంగా పనిచేస్తున్నాయి. భక్తులు క్రమ శిక్షణతో పూజా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు పోలీసు సిబ్బంది చురుకుగా వ్యవహరించాల్సిందిగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'జగన్ ది అక్రమ సంబంధం'... షర్మిల షాకింగ్ కామెంట్స్!



**విజయవాడ,జనవరి 10 (వార్తాప్రభ) :** ఈ క్రమంలో ఆ కామెంట్లకు బలం చేకూరుస్తూ మరోసారి జగన్ పై షాకింగ్ వ్యాఖ్యలు చేశారు ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల. సమయం ఏదైనా, సందర్భం మరేదైనా, అంశం ఎలాంటిదైనా... వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి, తన సోద రుడు జగన్ పై నిప్పులు చెరిగే విషయంలో షర్మిల ఏమాత్రం తగ్గరనే కామెంట్లు ఇటీవల వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆ కామెంట్లకు బలం చేకూరుస్తూ మరోసారి జగన్ పై షాకింగ్ వ్యాఖ్యలు చేశారు ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల. అవును... తాజాగా ప్రధాన మంత్రి మోడీ ఆంధ్రప్రదేశ్ లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మోడీ శంకుస్థాపనలు చేశారు. అయితే.. విశాఖ స్టీల్ ప్లాంట్ పై మాత్రం నోరు మెదపలేదనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో.. ఈ విషయంపై స్పందిస్తూ జగన్ పై విమర్శలు గుప్పించారు షర్మిల. ఇందులో భాగంగా... ప్రధాని తన తాజా పర్యటనలో విశాఖ స్టీల్ ప్లాంట్ పై ఏమీ మాట్లాడకపోయినా.. రాష్ట్రంలోని కూటమితో పాటు జగన్ కూడా మౌనంగా ఉండిపోయారని షర్మిల విమర్శించారు. కేంద్రంలోని బీజేపీతో రాష్ట్రంలో ఎన్డీయే కూటమిది సక్రమ సంబంధం అని చెప్పిన షర్మిల... జగన్ ది మాత్రం అక్రమ సంబంధం అని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఇదే సమయంలో... వైఎస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డ అయ్యి ఉండి జగన్ బీజేపీతో అంటకాగుతున్నారని విమర్శలు గుప్పించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పై మోడీ మాట్లాడకపోయినా మౌనంగా ఉండటంపై అటు ఏపీ కూటమి ప్రభుత్వాన్ని, జగన్ ను ప్రశ్నించారు. ఈ నేపథ్యంలోనే నేడు విశాఖలో మౌనదీక్ష చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో విశాఖలో పర్యటిస్తున్న షర్మిల... జై భీమ్, జై బాపూజీ, జై సంవిధాన్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సమయంలో కాంగ్రెస్ అంబేద్కర్ జపం చేస్తే తప్పేమిటని ఆమె ప్రశ్నించారు. అంబేద్కర్ కోసం మాట్లాడితే తట్టుకోలేకపోతున్నారని భారతీయ జనతాపార్టీపై విమర్శలు గుప్పించారు. అంబేద్కర్ ను బీజేపీ అవమానపరిచిందని మండిపడ్డారు. ఇదే సమయంలో... కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంటే రిజర్వేషన్స్ ఉండవని.. రాజ్యాంగాన్ని కూడా మార్చేస్తారని సంచలన ఆరోపణలు చేసిన షర్మిల... అంబేద్కర్ ను అవమానించిన హోంమంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని.. లేకపోతే ప్రధాని మోడీ ఆయనను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.


## దస్తావేజులు పోయినవి

విజయవాడ టౌన్, మాచవరం, కుటుంబరావు వీధి, డోరు నెం.31-17-17 కాపురస్తుడు లంక శ్రీకృష్ణ భగవానులు గారి కుమారుడు లంక అన్నపూర్ణ సోమశేఖర ప్రసాద్ అనే నేను మా ఇంటివద్ద నుండి మాచవరం సెంటర్‌కు జిరాక్సు నిమిత్తం వెళ్లుచుండగా కవర్‌లో ఉంచిన విజయవాడ సబ్‌రిజిస్ట్రారు కార్యాలయంలో నెం.1813/1971, 3168/1970ర్లుగా రిజిస్ట్రీ కాబడిన ఒరిజినల్ విక్రయ దస్తావేజులు జారీ పడిపోయినవి. వెంటనే పరిసర ప్రాంతములో వెతకగా ఎక్కడ కనపడలేదు. కావున ఎవరికైనా దస్తావేజులు కనపడిన యెడల నాకు తెలియపరచినచో తగిన పారితోషికం అందజేయబడును. వాటిని ఎవ్వరైనా దుర్వినియోగ పరచినచో చట్టప్రకారం చర్యలు తీసుకొందునని, సదరు దస్తావేజులను ఎవరికినీ తాకట్టు పెట్టుటగానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగి యుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

సెల్ నెం.9030630611

వార్తా ప్రభ

హైదరాబాద్

# విద్యార్థినిలకు, అధ్యాపకురాళ్లకు ముగ్గుల పోటీ



**శేరిలింగంపల్లి,జనవరి 10 (వార్తాప్రభ):**సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ,తృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా శుక్రవారం శేరిలింగంపల్లి డివిజన్ తారానగర్ పరిధిలో గల విద్యానికేతన్ మోడల్ హైస్కూల్ నందు విద్యార్థినులకు మరియు అధ్యాపకురాళ్ళకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ పరిశుభ్రత,ఆరోగ్యం,అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు.ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది.పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి,సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి.నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము అని అన్నారు.ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి.గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపు పిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి.ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటి లోనికి రాకుండా అడ్డుకుంటాయి.ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీర భంగిమలలో పనిచేయవలసి ఉటుంది.ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు.కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు అని అన్నారు.ఈ పోటీలలో 25 మరియు 30 మంది మహిళలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ కనకదుర్గ,అధ్యాపకురాలు సత్యవతి,కరస్పాండెంట్ రామాచారి మరియు అలాగే ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా అనంతపద్మనాభ స్వామి వారికి ప్రత్యేక పూజలు





**కుత్బుల్లాపూర్ జనవరి 10 (వార్తాప్రభ) :** వైకుంఠ ఏకాదశి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను యువ నేస్తం ఫౌండేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు, వారి యొక్క ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్ విచ్చేసి,శ్రీ వైకుంఠనాథుడైన అనంత పద్మనాభ స్వామినీ దర్శించుకుని, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలకు వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలను తెలియజేశారు. శ్రీ మహావిష్ణు ప్రజలందరిని చల్లగా చూడాలని, ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలిగించాలని కోరుకున్నానని తెలిపారు. మహిళలు చేసిన కోలాట నృత్యాలు, భక్తులను ఆకట్టుకున్నాయి. ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల మధుసూదనాచార్యులు, తిరుమల కృష్ణ చైతన్య, తిరుమల రామానుజాచార్యులు. శ్రీ అనంత పద్మనాభ స్వామిని విశేషంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో నార్ల కంటి శ్యాం కుర్మా, నక్క ప్రకాష్, ఠాకూర్ విజయేందర్ సింగ్, జిట్టా రామేశ్వర్ రెడ్డి, ఉల్పి వెంకటేష్, ఊరడి మల్లికార్జున్, రత్నం కిరణ్ కుమార్ గౌడ్, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఝాన్సీ రెడ్డి ప్రత్యేక పూజలు



**తొర్రూర్ జనవరి 10 (వార్తా ప్రభ)**ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి శుక్రవారం తొర్రురు పట్టణంలోని పాటిమిది శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నారు.అనంతరం రాయపర్తి మండలం సన్నూరు గ్రామంలోని పురాతన శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి సందర్భం భక్తులందరికీ పవిత్రతను, ఆధ్యాత్మికతను కలిగిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య శారద ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారూ.

# సకల సంబరాల కలయిక సంక్రాంతి!!

● రామగుండాన్ని ఎడ్యుకేషన్ సిటీగా మారుస్తా ● విద్యార్థుల ఫోకస్ ఉజ్వల భవిష్యత్తుపై ఉండాలి ● రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 10 (వార్తాప్రభ ప్రతినిధి)**సకల సంబరాల కలయిక సంక్రాంతి పండుగ అని అన్నారు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. ఈ మేరకు శుక్రవారం రామగుండం ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్ సందర్శించి విద్యార్థులతో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి గాలిపటాలు ఎగురవేశారు ఎమ్మెల్యే. అనంతరం ఆయన మాట్లాడుతూ.... రామగుండాన్ని ఎడ్యుకేషన్ సిటీగా మారుస్తా అని విద్యార్థులకు హామీ ఇచ్చారు. విద్యార్థుల ఫోకస్ ఉజ్వల భవిష్యత్తుపై ఉండాలి అని సూచించారు. ఈ వేడుకలలో పాఠశాల హెడ్ మాస్టర్ అజ్మీర, ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్, పాఠశాల టీచర్లు, తల్లిదండ్రులు, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# "అనురాగ్" స్పెషల్ స్కూల్ క్యాలెండరు ఆవిష్కరించిన దీప కపూర్



**హైదరాబాద్, జనవరి 10 (వార్తాప్రభ)** అనురాగ్ స్పెషల్ స్కూల్ 2025 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను ఈరోజు సుచిత్ర అకాడమీలో శ్రీమతి దీప కపూర్ చే ఆవిష్కరణ చేయబడినది. "విద్య ద్వారా సాధికారత చేర్చడం" అనే ఇతివృత్తంతో క్యాలెండర్, సమగ్ర విద్య యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం మరియు మానసిక దివ్యాంగుల కు ఉన్న వ్యక్తులకు సహాయక వాతావరణాన్ని సృష్టించడం అనునది లక్ష్యంగా "అనురాగ్" పెట్టుకుంది . ఈ కార్యక్రమంలో అనురాగ్ స్పెషల్ స్కూల్‌కు చెందిన డాక్టర్ రామ్, శ్రీమతి మంజుల, బిర్రు .శృతి, మను మనోజ్‌తో పాటు సుచిత్ర అకాడమీకి చెందిన మనీషా, స్టెఫీ, సుమన్, షిఫా తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ రామ్, అనురాగ్ స్పెషల్ స్కూల్ తరపున దీప కపూర్, ప్రిన్సిపాల్, మరియు ప్రవీణ్ రాజు లకు తన కృతజ్ఞతలు తెలిపారు ఇది సమాజములో మంచి సందేశమునకు దోహదపడకలదని తెలిపారు ఇంక్లూజివ్ విద్యను ప్రోత్సహించడంలో మరియు మరింత సమతుల్యత కల సమాజాన్ని సృష్టించడంలో అనురాగ్ స్పెషల్ స్కూల్ మరియు సుచిత్ర అకాడమీల అనుబంధానికి ఈ కార్యక్రమం నిదర్శనం అని అన్నారు అనంతరము ఇంటరాక్టివ్ సెషన్ జరిగినది మరియు అనురాగ్ విద్యార్థులు మరియు సిబ్బంది సుచిత్ర అకాడమీలో పర్యటించారు.

# శోభాయమానంగా ముక్కోటి ఏకాదశి!!

● స్వామిని ఉత్తర ద్వారం దర్శనం చేసుకున్న భక్తులు ● కన్నుల పండుగగా మహా క్షీరాభిషేకం, ప్రత్యేక పూజలు ● పల్లకి సేవలో సేదతీరిన మూలవిరాట్లు ● తెల్లవారుజాము నుంచే భక్తులతో కిటకిటలాడిన కోదండ రామాలయం ● ఘనంగా సహస్రనామాలు, నివేదనలు, సప్త హారతులు ● చూసి పరవశించి పోయిన భక్త జనం ● కోదండ రామాలయం ప్రధాన అర్చకులు గోవర్ధనగిరి మధుసూదన ఆచార్యులు





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 10 (వార్తాప్రభ ప్రతినిధి)** గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని కోదండ రామాలయంలో, ఆలయ ప్రధాన అర్చకులు గోవర్ధనగిరి మధుసూదనాచార్యులు పర్యవేక్షణలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామిని ఉత్తర ద్వారం దర్శనం చేసుకున్నారు. ఉదయం నుంచే ప్రధాన అర్చకులు లక్ష్మీ సమేత యోగ, శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల మూలవిరాట్లకు మహా క్షీరాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉపనిషత్తుల పూర్వక మంత్రాల అనంతరం పండితుల మంత్రోచ్చారణల మధ్య మంగళ వాయిద్యాలతో ఉ త్తర ద్వారం వద్ద అప్పటికే సర్వాంగ సుందరంగా అలంకరించిన పుష్ప వేదికపై ఉత్సవమూర్తులను ఆలయం నుండి తీసుకువచ్చి పుష్ప వేదికపై ఆసీనులు గావించారు. అనంతరం సహస్రనామాలు, నివేదనలు, సప్త హారతులు, మంత్రపుష్పత్తి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు ఆలయ అర్చకులు. ఈ ఏడాది ఆలయ ప్రాంగణాన్ని అత్యంత అందంగా, శోభాయ మానంగా తీర్చిదిద్దారు. భక్తులు స్వామివారి దర్శనం అనంతరం ఆలయ ప్రాంగణంలో ఫోటోలను జ్ఞాపకాలుగా మలుచుకున్నారు. అత్యంత అద్భుతంగా రెండు కళ్ళు చాలని విధంగా జరిగిన పూజా కార్యక్రమాలను చూసి భక్తజనం పరవశించి పోయినది. ఈ సందర్భంగా భక్తులకు ప్రధాన అర్చకులు ముక్కోటి ఏకాదశి ప్రత్యేకతను వివరించారు. ముక్కోటి నాడు శ్రీ మహావిష్ణువు యోగనిద్ర నుండి మేల్కొని ఉత్తర ద్వారం నుంచి దర్శనం ఇస్తాడు అని, ఉత్తర ద్వారం ద్వారా స్వామిని దర్శిస్తే ఎంతో పుణ్యఫలం లభిస్తుంది అని తెలిపారు. స్వామి నిద్ర నుంచి లేచిన రోజు తొలిగా తామే దర్శనం చేసుకుని మనసులో కోరిక కోరుకుంటే తక్షణమే తీరుస్తాడని నమ్మకం తరతరాల సాంప్రదాయంగా కొనసాగుతున్నది అని అన్నారు. ప్రధాన అర్చకుల సుపుత్రులు గిరిధర్, శశిధర్ భక్తులను ఆశీర్వదించి తథాస్తు దేవతల అనుగ్రహం భక్తులపై ఉండాలి అని పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం కొస మెరుపు.

# దోమలు బాబోయి దోమలు....

● దోమల నిర్మూలనకు చర్యలు తీసుకోండి. ● అధికారులకు బిజెపి నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ వినతి



**శేరిలింగంపల్లి,జనవరి 10' (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి ని9యోజక వర్గం లోని చందానగర్ సర్కిల్ మియాపూర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలు,బస్తిల్లో దోమలు వీర విహారం చేస్తున్నాయని గ్రామస్తులు,కాలనీ వాసులు తెలిపారు.గత కొన్ని రోజులుగా దోమల బెడద ఎక్కువైందనీ ,వీటి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎన్ని సార్లు పిర్యాదు చేసినా వారు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గతం లో పిర్యాదు చేయగా ఒకసారి రెండు సార్లు ఫాగింగ్ చేశారని,మళ్ళీ నాలుగైదు నెలలు గా ఒక్కసారి కూడా ఫాగింగ్ చేయడం లేదని వాపోతున్నారు.దోమల మందు పిచికారీ చేయాలి – గ్రామస్తులు మక్త గ్రామం లో దోమల నివారణకు దోమల మందును పిచికారీ చేయాలనీ గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.వీధుల్లో, చెత్త వేసే ప్రాంతాల్లో,నీరు నిలువ ఉండే ప్రాంతాలు,చెరువు చుట్టూ దోమ నివారణకు స్ప్రే లు పిచికారీ చేయాలనీ కోరుతున్నారు.ఈ విషయమై అధికారులకు ఆన్ లైన్ ద్వారా పిర్యాదులు చేసినా ఎవ్వరు పట్టించుకోవడం లేదన్నారు.వైరల్ ఫివర్ లు వచ్చే అవకాశం ఉంది...అసలే వర్షాకాలం కావడంతో సాధారణంగా వైరల్ ఫివర్ లు వస్తుంటాయి.పైగా దోమలు ఎక్కువవ్వడంతో డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు భయపడుతున్నారు.గ్రామం లో,గ్రామం చుట్టూ పక్కలా చెత్త కుప్పలు,మురికి నీటి ప్రవాహాలు ఉండడంతో పాటు,పిచ్చి మొక్కలు కూడా విపరీతంగా పెరిగాయని ఇవన్నీ దోమలు పెరగడానికి కారణమాయ్యాయని,వీటిని తొలిగించాలని అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు. ఫాగింగ్ తో పాటు,దోమల నివారణకు మందులను పిచికారీ చేయాలనీ వారు కోరుతున్నారు.

### దోమల నిర్మూలనకు అధికారులు చర్యలు తీసుకోవాలి: -గుండె గణేష్ ముదిరాజ్



దోమల నివారణకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని బిజెపి సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ తెలిపారు .ఇపుడు అసలే కొత్త కొత్త రోగాలతో ప్రజలు ఇ బ్బ ం ద ి ప ల ు పడుతున్నారని, మరోసారి కరోనా లాంటి జబ్బులు వచ్చే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారని,వాటిని దృష్టిలో ఉంచుకొని అయినా మున్సిపల్ అధికారులు దోమల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అయన అన్నారు.

# తిరుపతి యాదవ్ ఇక డాక్టర్!!

● "మారం" విశిష్ట సేవలకు గౌరవ డాక్టరేట్
● పరిశోధన, అధ్యయన విభాగంలో ప్రధానం
● తమిళనాడు రాజధాని చెన్నైలో స్వీకరణ






**పెద్దపల్లి: జనవరి 10 (వార్తాప్రభ ప్రతినిధి)**పెద్దపల్లి జిల్లా ప్రాంతానికి చెందిన మారం తిరుపతి యాదవ్ ఇక డాక్టర్. వివరాల్లోకి వెళితే..... యాదవ జాతి, గొల్ల కురుమల ఆర్థిక అభివృద్ధి, స్థితిగతుల పట్ల గత 12 సంవత్సరాల నుండి చేస్తున్న పరిశోధన, అధ్యాయన విభాగంలో మారం తిరుపతి యాదవ్ కు తమిళనాడు రాష్ట్రానికి చెందిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ గౌరవ డాక్టరేట్ ఆ రాష్ట్ర రాజధాని చెన్నైలో శుక్రవారం స్వీకరించారు తిరుపతి యాదవ్. గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయడం పట్ల యాదవ సంఘంలో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. డాక్టర్ తిరుపతి యాదవ్ రాబోవు రోజుల్లో మరిన్ని అవార్డులు, రివార్డులు స్వీకరించాలని పలువురు అభినందించారు.

# పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది.

● శాసనసభ్యులు అరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,జనవరి10(వార్తాప్రభ):**శేరిలింగంపల్లి మండలం పరిధిలోని కొండాపూర్,గచ్చిబౌలి, శేరిలింగంపలి ్ల,మాదాపూర్, మియాపూర్,హఫీజ్ పేట్,చందానగర్,భారతి నగర్(పార్ట్) డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి /షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 11 మంది లబ్ధిదారులకు 11,01,276/- పదకొండు లక్షల ఒక వెయ్యి రెండు వందల డెబ్బై ఆరు రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి చెక్కుల రూపేణా అందచేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ 11 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులు అందచేయడం చాలా సంతోషకరమైన విషయం అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది అని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని,పేదింటి ఆడ బిడ్డకు పెద్ద అన్న లాగా నిలుస్తారు అని పీఏసీ చైర్మన్ గాంధీ కొనియాడారు.నిరుపేదల అడా బిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేని విధంగా,మానవతా దృక్పథంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగినది అని,అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని,పేదింటి వారి ఇండ్ల లో సంతోషంతో ఆడ పిల్లల పెండ్లి జరగాలని సదుద్దేశంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది అని పీఏసీ చైర్మన్ గాంధీ కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,ప్రసాద్,నరేష్ నాయక్, సంతోష్ ముదిరాజ్,శివ ముదిరాజ్,వెంకటేష్,భీమ్ రాజ్,అవినాష్,చందు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శిల్పారామంలో అలరించిన సాంస్కృత కార్యక్రమాలు





**శేరిలింగంపల్లి,జనవరి 10 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో గాంధీ శిల్ప బజార్ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం బెంగళూరు నుండి విచ్చేసిన నృత్య నూపుర స్కూల్ అఫ్ డాన్స్ గురువు మైథిలి దీపాల తన శిష్య బృందం చే గణపతి తాళం,శివ తాండవ స్తోత్రం,మధురాష్టకం, అయిగిరినందిని,భజమానస, కావడి చిందు,మూడుగారే యశోద ,ఏడుపంబె,అర్ధనారీశ్వర స్తోత్రం,అంబ శాంభవి,మంగళ హారతి అంశాలను స్నిగ్ధ దీపాల, దీప కృష్ణన్,దృష్టి శివకుమార్, సుజిత సందీప్,డాక్టర్ షాలిని సుబ్రమణియన్,పల్లవి లాల్ మొదలైన వారు ప్రదర్శించారు. డాక్టర్ కావ్య భరతనాట్య ప్రదర్శన ప్రదర్శించారు.

# ఎడిటోరియల్

## లోకేష్ ని ఇక ఆపేది ఎవరు ?

నారా లోకేష్. పెద్దగా పరిచయం అవసరం లేని పేరు. తండ్రి దిగ్గజ నాయకుడు జాతీయ స్థాయిలో పేరెన్నికగన్న మహా నేత. లోకేష్ కేరాఫ్ చంద్రబాబు అన్న దాని నుంచి మంత్రిగా లోకేష్ తన రాణింపుతో స్థాయి పెంచుకున్నారు. ఇపుడు ఆయన మరింతగా ఎదుగుతున్నారు. ఆ ఎదుగుదలకు ఒక గమ్యం ఉంది. అదే తన తండ్రి అధిరోహించిన ఆ పీఠం వైపుగా సాగడమే ఆ గమ్యం. అందుకోసం ఒక భారీ లక్ష్యం ఉంది. లోకేష్ లక్ష్యం గురి అయితే తప్పడం లేదు. పైగా జోరందుకుంది. విశాఖలో ప్రధాని నరేంద్ర మోడీ సభలో పవన్ కళ్యాణ్ హైలెట్ అవుతారు అని అంతా అనుకున్నారు. పవన్ కళ్యాణ్ నిండుగా సినీ గ్లామర్ ఉన్న వారు పైగా రాజకీయాల్లో ఉప ముఖ్యమంత్రిగా కీలక స్థానంలో ఉన్న వారు మోడీ మెచ్చిన వారు బాబుకు బాగా నచ్చుతున్న వారు కాబట్టి ఆయనే కచ్చితంగా ముఖ్య ఆకర్షణ అనుకున్నారు. అలాగే పవన్ ఒక ఆకర్షణగా ఉన్నారు కానీ అనూహ్యంగా నారా లోకేష్ హైలెట్ అయ్యారు. ఎంతలా అంటే ప్రధాని నరేంద్ర మోడీ ఆయనకు కుటుంబంతో సహా ఒక సారి ఢిల్లీ వచ్చి తనను కలవమని కోరినంతగా. అంతే కాదు నారా లోకేష్ ప్రసంగం చేస్తూ ఉంటే మోడీ ఎన్నడూ లేనిది ఆసక్తిగా విన్నారు. పదే పదే నమో అంటూ లోకేష్ మంత్రం చెబుతూంటే దానికి మంత్ర ముగ్దుడైనట్లుగా ప్రధాని మోడీ కనిపించారు. టీడీపీలో చంద్రబాబుతో మోడీ దోస్తీ పాతది. ఆయన గురించి బాగా తెలుసు. కానీ విశాఖ సభలో మాత్రం మోడీకి అర్థమైంది తెలిసింది మరోటి ఉంది. అదే టీడీపీకి బలమైన భావి వారసుడు సిద్ధంగా ఉన్నారు అని. మోడీ సైతం లోకేష్ పట్ల వాత్సల్యం చూపించారు కాబట్టి ఆయనకు ఆశీస్సులు అందించినట్లే అనుకోవాలి. ఇక లోకేష్ గురించి చెప్పుకుంటే టీడీపీ సింగిల్ గా ఏపీలో ప్రభుత్వం స్థాపిస్తే ఆయనే ఉప ముఖ్యమంత్రి. ఇందులో ఎవరికీ ఏ రకమైన డౌట్లూ ఉండాల్సిన అవసరం లేదు. అయితే ఈ రోజుకీ టీడీపీకి సొంతంగా బలం ఉంది. 135 దాకా సీట్లు ఉన్నాయి. కానీ పొత్తు ధర్మంతో జనసేన బీజేపీలతో కలసి కూటమిని ఏర్పాటు చేసింది. అలా కూటమి పక్షాన రెండవ అతి పెద్ద పార్టీగా ఉన్న జనసేనకు ఉప ముఖ్యమంత్రి పదవి దక్కింది. పవన్ ఆ పదవిలో కుదురుకున్నారు. ఇక చంద్రబాబుతో సరిసమాన హోదాతో ఆయన ముందుకు సాగుతున్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడు నెలలు నిండిపోయాయి. అటు బాబు ఇటు పవన్ తప్ప మూడవ పేరు వినిపించడం లేదు. కానీ లోకేష్ ప్రాధాన్యత అంతకంతకు పెరుగుతోంది. అది జన ముఖంగా తెలియాలీ అంటే ఆయన ఇమేజ్ ని పెంచాలీ అంటే ఏమి చేయాలో అవన్నీ చేయమని ఎటువంటి శషబిషలు పెట్టుకోవద్దు అంటూ టీడీపీ అనుకూల మీడ ఒక వైపు ఊదరగొడుతోంది. టీడీపీ అధినాయకత్వాన్ని అలెర్ట్ చేస్తోంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే 2029 నాటికి జగన్ పవన్ తో సరిసమానంగా ఇమేజ్ లోకేష్ కి దక్కదని కూడా హెచ్చరిస్తోంది. అందుకేనేమో అన్నట్లుగా ప్రధాని సభలో లోకేష్ ని ముందు పెట్టి హైలెట్ చేశారు. ఇక ఫ్లెక్సీలలో ఎక్కడ చూసినా బాబు పవన్ తో పాటు లోకేష్ కి ప్రాధాన్యత ఇచ్చారు. ఇక ఇవ్వాల్సింది చేయాల్సింది ఒకటి మిగిలి ఉంది అదేంటి అంటే ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వడం. అది కనుక ఇస్తే ఇలా అడపా తడపా జరిగే ప్రధాని స్థాయి పెద్దల స్థాయి సభలలో హైలెట్ కావడం కంటే పర్మినెంట్ గా ప్రతీ రోజూ హైలెట్ కావచ్చు. అంతే కాదు బాబు వారసుడు లోకేష్ బాబు అన్నది సాదర జనానికి కూడా అర్థమయ్యేలా మెసేజ్ ని కూడా పంపించవచ్చు. ఈ విషయం టీడీపీ పెద్దలకు తెలియదా అంటే తెలుసు. కానీ ఎందుకు ఆలోచిస్తున్నారు అంటే ఒక వ్యూహం ప్రకారమే అనుకోవాలి. ఒకే ఒక ఉప ముఖ్యమంత్రి ఇస్తేనే తాను తీసుకుంటాను అని పవన్ కండిషన్ పెట్టారు అని ఒక వార్త అప్పట్లో ప్రచారం అయితే సాగింది. అదెంత వరకూ నిజమో తెలియదు. అయినా సరే లోకేష్ ని ఉప ముఖ్యమంత్రిని చేద్దామని అనుకుంటే ఆపేదెవరు అన్న ప్రశ్న ఉండనే ఉంది. ఇక కొత్త తెలుగు సంవత్సరం ఉగాది తరువాత ఏపీ మంత్రి వర్గంలో మార్పులు ఉంటాయని అంటున్నారు. నాగబాబు మంత్రిగా ప్రమాణం చేస్తారు అన్నది ఖాయమైన వేళ శాఖల్లో సైతం మార్పులు అంటూ ప్రచారం సాగుతోంది. ఇదే సందర్భంలో లోకేష్ కి పదోన్నతి ఇచ్చి డిప్యూటీ సీఎం చేస్తారు అంటూ కొత్త ప్రచారం అయితే ఊపందుకుంది. చూడాలి మరి ఈ ప్రచారంలో నిజమెంత వరకూ ఉందో.

## నవోదయ ప్రవేశ పరీక్షలకు తేదీ ఖరారు

**హిందూపురం జనవరి 10(వార్తాప్రభ ప్రతినిధి)** :జవహర్ నవోదయ విద్యాలయ 6వ తరగతి ప్రవేశ పరీక్ష జనవరి 18న ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 1.30 వరకు జరుగుతుందని శుక్రవారం డీఈవో కృష్ణప్ప తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల అడ్మిషన్ కార్డు జవహర్ నవోదయ విద్యాలయ లేపాక్షి కార్యాలయం నుండి పొందవచ్చునన్నారు. విద్యార్థులు పరీక్ష రోజున ఉదయం 10.30కి వారికి కేటాయించిన పరీక్ష కేంద్రాల్లో హాజరు కావలన్నారు. మరిన్ని వివరాలకు ప్రిన్సిపాల్ 9573287480ను సంప్రదించాలన్నారు.




## మేలిమి రత్నాల సరాలు



అదుపు లేని ఆశలు
తెచ్చిపెట్టు దుఃఖము
మితమైన కోరికలు
పంచి పెట్టు మోదము
వ్యతిరేక భావనలు
ప్రగతికి అవరోధము
శ్రేష్ఠమైన తలపులు
పంచును ఆనందము
అక్కరలో సాయము
పేదోళ్లకు న్యాయము
అర్హులకు మాత్రమే
చేయాలోయ్! ధర్మము
కన్నోళ్లకు సేవలు
చేస్తేనే పుణ్యము
మనసులోని ప్రేమలు
పంచితే సముచితము
ఎన్నెన్నో దారులు
కన్పించును నేస్తము!
అన్నిటిలో శ్రేష్ఠము
మేలైనది క్షేమము

**గద్వాల సోమన్న** ,
9966414680

# పండుగలు మన జీవన విధానాన్ని తెలుపుతాయి!

**● శ్రీ గాయత్రి స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు. ● ముఖ్య అతిథులుగా జడ్పీటీసీ తెనాలి నిర్మలమ్మ, డాక్టర్ రాధ.**






**పొదలకూరు జనవరి 10 (వార్తాప్రభ)** పట్టణంలోని శ్రీ గాయత్రి విద్యామందిర్ లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణమంతా రంగవల్లి కలు తోరణాలతో నింపారు .కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీటీసీ సభ్యురాలు తెనాలి నిర్మలమ్మ ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ రాధ విచ్చేశారు. పాఠశాల కరస్పాండెంట్ చైతన్య కుమార్ రెడ్డి వీరిరువురిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ పండుగల్లో సంక్రాంతి పండుగకు విశిష్టమైన స్థానముందన్నారు. మన జీవన విధానాన్ని తెలిపే గొప్ప సాధనాలు పండుగలన్నారు. ఎక్కడెక్కడో వున్న కుటుంబ సభ్యులంతా ఈ పండుగకు ఒక చోట చేరి తారతమ్యాలు మర్చిపోయి ఆనందంగా పండుగ వాతావరణంలో మునిగి తేలుతారన్నారు. పిండి వంటలు చేయడం ఇళ్లంతా కల్లాపి చల్లి అందమైన ముగ్గులు వేయడం కొత్త బట్టలు ధరించడం బంధువుల రాకపోకలు హరిదాసు వేషధారణలు గాలిపటాలు ఎగరవేయడం కోడిపందాలు ఎడ్ల పందాలు ఇలా ఒకటేమిటి ఈ పండుగంతా ప్రత్యేకతల సమ్మేళనమే అని అన్నారు. అనంతరం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు విద్యార్థులకు వేరువేరుగా ఆటపోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి ప్రత్యేక బహుమతులు అందజేశారు. అలాగే బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం చిన్నారులపై రేగిపళ్లు గుమ్మరిస్తూ ఆశీర్వదించారు. పాఠశాల ఆవరణంలో భోగి మంటలు వేసి ఒకరికొకరు సంక్రాంతి శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రబాబు వైస్ ప్రిన్సిపాల్ ఏడుకొండలు సిబ్బంది పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి సందర్భంగా అయ్యప్ప స్వామి దేవస్థానంలో పెద్ద పడిపూజ నిర్వహించిన బైరెడ్డి, దారపనేని





**కనిగిరి జనవరి 10 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భముగా పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పెద్ద పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు చిమట పట్టాభి స్వామి, చిమట కార్తీక్ స్వామి పేద మంత్రాలతో అయ్యప్ప స్వామి దేవస్థానం దద్దరిల్లేలా పెద్ద పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. మొట్టమొదటిగా విఘ్నేశ్వర స్వామి పూజతో మొదలుపెట్టి, సుబ్రహ్మణ్యస్వామి, మాళికాపుర మాత, నాగదేవత లకు ఘనంగా వేద పండితుల వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. దేవస్థానం గౌరవ అధ్యక్షులు విశ్వనాథుని సత్యనారాయణ (మణికంఠ స్వామి) పర్యవేక్షణలో దేవస్థానం చైర్మన్లు కావిటి వెంకటసుబ్బయ్య, గుత్తి వెంకటరాజా పెద్ద పడిపూజ కార్యక్రమం ఆద్యాతం ఏర్పాట్లను పర్యవేక్షించారు. అయ్యప్ప స్వామి దేవస్థానంలో 18 మెట్లకు ప్రతి మెట్టు కు పడిపూజ వెలిగించి స్వామివారి కృపకు బైరెడ్డి, దారపనేని పాత్రులైనారు. పెద్ద పడిపూజ కార్యక్రమాన్ని వీక్షించుటకు అయ్యప్ప స్వాములు భారీ ఎత్తున పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. పెద్ద పడిపూజ అనంతరం అయ్యప్ప స్వాములకు, సివిల్ స్వాములకు బైరెడ్డి జయరామిరెడ్డి ఉదయం అల్పాహారం భిక్షను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్లు కావిటి వెంకటసుబ్బయ్య, గుత్తి వెంకటరాజా, మన్నం రమణయ్య, ఓగూరి ఏడుకొండలు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# భక్తులతో పోటెత్తిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత గరుడాచల స్థిత వెంకటేశ్వర స్వామి ఆలయం





**విజయవాడ పశ్చిమ జనవరి 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని చిట్టినగర్ లోని నగరాల దేవస్థానం పద్మావతి గోదాదేవి సమేత గరుడాచల వెంకటేశ్వర స్వామి దేవస్థానము శుక్రవారం భక్తులతో పోటెత్తింది. స్వామివారికి ఉత్తరద్వారం ఏర్పాటు చేయగా ఈ ద్వారం గుండా స్వామిని దర్శించుకుంటే మోక్షం కలుగు తుంది చుట్టుపక్కల నుండి ప్రాంతాల నుండి విరివిగా వచ్చిన భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. నగర ప్రముఖులు వెస్ట్ జోన్ ఏసీపి దుర్గారావు , మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి నగర ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే స్వామివారికి దాతచే ఇవ్వబడిన వజ్రకవచ అలంకారం చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ప్రధాన అర్చకులు వినుకొండ రత్నమాచార్య స్వామి ఆధ్వర్యంలో ఉత్తర ద్వారపూజ ధనుర్మాస గోదాదేవి విశేష పాసుర సేవ విష్ణు సహస్రనామార్చన తీర్థప్రసాద గోష్టి జరుపుకొని వచ్చిన భక్తులకి దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపల్లి అప్పారావు, కోశాధికారి పిల్లా శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు తమ్మిన సూర్యకుమారి, ఎల్లా రాజారావు, పోతిన వెంకట ధర్మారావు, పోతిన సాంబశివరావు , కామందు నరసింహ రావు, మజ్జి శ్రీనివాసరావు, పొట్నూరి దుర్గాప్రసాద్, శ్రీరం వెంకట్రావు, రామకృష్ణ, విజయ్, పోతిన బేసికంటేశ్వరుడు లు భక్తులకు ద్వారా తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం నగరోత్సవ కార్యక్రమం అత్యంత వైభోపేతంగా జరిగింది.

# వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు.







**అవనిగడ్డ: జనవరి 10(వార్తాప్రభ ప్రతినిధి)** ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారు భక్తులకు ఉత్తర ద్వార దర్శనం అనుగ్రహించారు. అవనిగడ్డ నియోజకవర్గంలోని ఘంటసాల మండలం శ్రీకాకుళంలో వేంచేసియున్న శ్రీకాకుళేశ్వర స్వామి వారి ఆలయంలో ఆంధ్ర మహావిష్ణువు దేవేరుల సమేతుడై భక్త జనులకు ఉత్తర ద్వార దర్శన భాగ్యం అనుగ్రహించారు. తెల్లవారుఝమునుండే భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. స్వామివారికి అమ్మవార్లకు విశేష పూజాకార్యక్రమాల నిర్వహణ అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉన్న ఆస్థాన మండపంలో ఆస్థాన పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. తదుపరి గరుడవాహనంపై దేవేరుల సమేతుడై శ్రీవారు ఆసీనులై మంగళవాయిద్యాలు, మేళతాళాలు హోరులో భక్తజనుల గోవింద నామస్మరణల మధ్య గ్రామోత్సవానికి బయలుదేరారు. ఆలయ సహాయ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాద రావు పర్యవేక్షణలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఏర్పాట్లు భక్తుల మన్ననలందుకున్నాయి. చల్లపల్లి జమిందారీ వారసులతో పాటు స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కుటుంబ సమేతంగా వేడుకలకు హాజరై పూజాకార్యక్రమాలు జరిపించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని సర్పంచ్ ముప్పనేని రవి ప్రసాద్, ఎంపిటిసి సభ్యులు చిన్నా తదితరులతో కలిసి ఎంఎల్ఏ మండలి ప్రారంభించారు. ఇదే విధంగా చల్లపల్లిలో వేంచేసియున్న శ్రీ గరుడ ఆంజనేయస్వామి సహిత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. నియోజకవర్గంలోని వైష్ణవ ఆలయాలలో వైకుంఠ ఏకాదశి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగాయి

## శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు





**విజయవాడ పశ్చిమ జనవరి 10: (వార్తా ప్రభ ప్రతినిధి)** ముక్కోటి ఏకాదశి వేడుకలు కొత్తపేటలోని శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఆలయాన్ని చక్కగా అలంకరించడంతో పాటుగా ఉత్తర ద్వార దర్శనాన్ని ఏర్పాటు చేయడంతో భక్తులు క్రమ పద్ధతులు స్వామివారిని దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, కార్పొరేటర్లు మహదేవు అప్పాజీ రావు, మరుపిళ్ళ రాజేష్ ,ఉమ్మడి చంటి ఇంకా పలువురు ప్రముఖులు శ్రీ వేణుగోపాల స్వామివారిని దర్శించుకున్నారు. ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ప్రముఖులకు దేవస్థానం కమిటీ పాలకవర్గ అధ్యక్షులు వంజరపు సూర్యారావు, కార్యదర్శి మురపాల దుర్గారావు తదితర కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు



**విజయవాడ పశ్చిమ జనవరి 10 : (వార్తా ప్రభ ప్రతినిధి)** ధనుర్మాస పునస్కరించుకొని శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలో కొండప్రాంతంలో ఉన్న ఈ దేవాలయంలో సువర్చల సమేత పంచముఖ ఆంజనేయ స్వామి మరియు సీతారామ లక్ష్మణ భరతశత్రుఘ్నులు స్వామివారి ఉత్సవమూర్తుల్ని ఉత్తర ద్వార దర్శనము ఏర్పాటు చేశారు. ఉదయం ప్రాతః కాల నుంచి భక్తులు స్వామివారులుని దర్శించుకొని స్వామివారి అనుగ్రహ పాత్రులై తరించిన భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## అల్లుడి దాడిలో అత్త మృతి

**పోరంకి ప్రభునగర్‌లో ఘటన...కేసు నమోదు**

**పెనమలూరు జనవరి 10 (వార్త ప్రభ ప్రతినిధి )**తన కుమార్తెను పాఠశాలకు వెళ్లకుండా మాన్పించి, షాపింగ్ మాల్‌లో పనికి చేర్పించారంటూ అత్తపై అల్లుడు దాడి చేశాడు. దీంతో అత్త అక్కడికక్కడే మృతి చెందింది. అల్లుడు పరారయ్యాడు. ఈఘటన పోరంకి ప్రభునగర్ శ్రీనగర్ కాలనీలో గురువారం తెల్లవారుజామున జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..తన భర్త నరేష(తెలంగాణ)తో విభేదాల కారణంగా నారబోయిన స్వర్ణలత పోరంకి ప్రభునగర్ శ్రీనగర్ కాలనీలోని తన తల్లి రాణి వద్ద రెండేళ్లుగా ఉంటోంది. కుమార్తెను ఉయ్యూరులోని ఓ ప్రైవేటు పాఠశాలలో చదివించేవారు. కొంతకాలం క్రితం చదువు ఇష్టంలేదని కుమార్తె బడికి వెళ్లడం మానేసి, తల్లి స్వర్ణలత, అమ్మమ్మ రాణితో కలిసి ఇంటివద్దనే ఉంటోంది. దీంతో నరేష్ తన కుమార్తెను చదువు మాన్పించి పనిలో పెడతారా అంటూ అనేకసార్లు ఇంటికి వచ్చి గొడవ పడుతుండేవాడు. గురువారం తెల్లవారుజామున అత్త రాణి బ్రష్ చేసుకుంటుండగా ఆకస్మాత్తుగా నరేష్ ఇంట్లోకి వచ్చాడు. తన కుమార్తెను బడికి పంపకుండా మాన్పించేస్తారా.. పొలాన్ని కూతురు పేర రాయమంటారా? అని గొడవ పెట్టుకున్నాడు. బూతులు తిడుతూ పక్కనే ఉన్న కర్రతో రాణి తలపై బలంగా మోదాడు. ఆ దెబ్బకు రాణి కింద పడిపోయింది. అత్తపై కూర్చుని రాయితో తలపై బలంగా కొడుతుండడంతో రాణి పెద్దగా అరిచింది. అరుపులు విన్న కూతురు స్వర్ణలత బయటికి వచ్చి చూసేసరికి రాణి కింద పడిపోయి ఉంది. స్వర్ణలతను తోసుకుంటూ నరేష్ బయటకు పరారయ్యా డు. స్థానికులు 108కు ఫోన్ చేసి విజయవాడ జీజీహెచ్‌కు తరలించగా వైద్యులు పరీక్షించి రాణి అప్పటికే మృతి చెందిందని ధ్రువీకరించారు. పోలీసులు కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న నరేష్ కోసం గాలిస్తున్నారు.

## జమ్మవరంలో నేడు మంత్రి 'ఆనం 'పర్యటన



**అనుమసముద్రంపేట జనవరి 10 (వార్తాప్రభ)** ఆత్మకూరు నియోజకవర్గంలోని ఏఎస్పేట మండలం జమ్మవరం గ్రామంలో 11వ తేదీ శనివారం సాయంత్రం నాలుగు గంటలకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి పర్యటించను న్నట్లు తెలిపారు. మండలం లోని జమ్మవరం గ్రామంలో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రివర్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి పాల్గొంటారు. జమ్మవరం గ్రామంలో నిర్మించిన సిసి రోడ్లు గోకులాల ప్రారంభోత్సవాలు అలాగే అభివృద్ధి పనుల శంకుస్థాపనలు నిర్వహించను న్నట్లు తెలిపారు. తొలిసారిగా వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు శంకుస్థాపన లకు విచ్చేయుచున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు కోరారు.

# "కలియుగ దైవం వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య".

**- పూజలో పాల్గొన్న బీసీ సంఘం నేతలు.**



**ఎల్బీనగర్,వార్తప్రభ ( జనవరి 10):**వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణయ్య తిరుమలలో కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకునే అదృష్టం పొందారు. ఆయనతో పాటు బీసీ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, బీసీ సంఘం నేత నీలం కృష్ణ తదితర ప్రముఖులు కూడా స్వామి వారి దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు వారిని శాలువాలతో ఘనంగా సత్కరించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# ముక్కోటి ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి.



**- కుటుంబ సమేతంగా వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి .**

**ఎల్బీనగర్:వార్తప్రభ (జనవరి 10):**వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తన సతీమణి మాధవి, కుమారుడు కృష్ణవంశీధర్ రెడ్డిలతో కలిసి శుక్రవారం తిరుమలలో శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అర్చకులు శాలువాతో ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామి వారి సేవలో పాల్గొని, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

# సంక్రాంతికి ఇళ్ల భద్రతపై సరూర్నగర్ సీఐ హెచ్చరిక .




**ఎల్బీనగర్: జనవరి 10 (వార్తాప్రభ):**సంక్రాంతిని పురస్కరించుకుని సరూర్‌నగర్ సిఐ సైదిరెడ్డి ఊళ్లకు వెళ్లే ప్రజలకు పలు సూచనలు చేశారు. పండుగ సమయంలో ఇళ్లు ఖాళీగా ఉండడం దొంగతనాలకు దారితీయవచ్చని హెచ్చరిస్తూ, విలువైన వస్తువులు బ్యాంక్ లాకర్‌లో భద్రపరచడం, తాళం కనిపించకుండా ఉంచడం, ఇంట్లో లైట్లు ఆన్‌లో ఉంచడం, బిసి కెమెరాలు అమర్చడం వంటి భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గమనించి, డయల్100కు డయల్ చేసి సమాచారం అందించాలని కోరారు

# చైనా మాంజాలపై హయత్ నగర్ సిఐ కఠిన చర్యలు.- ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్



**ఎల్బీనగర్: జనవరి 10 (వార్తాప్రభ)** రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు, హయత్ నగర్ సిఐ పి.నాగరాజ్ గౌడ్ చైనా మాంజా విక్రయాలు, వినియోగంపై కఠిన హెచ్చరికలు జారీ చేశారు. మాంజా ప్రమాదకర పదార్థాలతో తయారవడం వల్ల గాయాలు , ప్రాణాపాయాలకు కారణమవుతుందని సీఐ తెలిపారు. చట్టపరమైన చర్యలు తప్పకుండా అమలు చేస్తామని స్పష్టం చేశారు. మాంజా విక్రయం గమనించిన ప్రజలు స్థానిక పోలీస్ స్టేషన్‌ను వెంటనే సంప్రదించాలని కోరారు. దీనిపై పోలీస్ గస్తీ స్ట్రాంగ్ గా నిర్వహిస్తామన్నారు.

# వినాయకనగర్ చౌరస్తాలో రక్తదాన శిబిరం



**మల్కాజిగిరి : జనవరి 10 (వార్తాప్రభ)** మైనంపల్లి హన్మంతరావు పుట్టినరోజు సంధర్భంగా వినాయకనగర్ చౌరస్తాలో రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్, బి కే శ్రీనివాస్, యూసి బాయ్ పిట్టల శ్రీనివాస్ పంజా శ్రీనివాస్ యాదవ్ జీడి సంపత్ గౌడ్ ఫరీద్ బాలరాజు యాదవ్ ఆగమయ్య పిట్టల నాగరాజు ధరణి కుమార్ కీర్తి గణేష్ ఆర్వరాజు పివి సత్యనారాయణ చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు



# వడ్డేపల్లి రాజేశ్వరరావు ను కలిసిన బాలు యాదవ్.



**కూకట్ పల్లి,జనవరి1(వార్తాప్రభ):**భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల సందర్భంగా కూకట్ పల్లి పార్ట్ - 2 (పాపిరెడ్డి నగర్) డివిజన్ నూతన అధ్యక్షునిగా ఏకగ్రీవంగా నియమితులైన బాలు యాదవ్. శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. సంస్థాగతంగా కింది స్థాయి నుంచి పార్టీ యొక్క పట్టిష్టతకు కృషిచేసి పార్టీని బలోపేతం చేయాలని పార్టీ మనపై పెట్టుకున్నటువంటి నమ్మకాన్ని ఎల్లవేళలా నిలబెట్టుకుని తగిన సమయాన్ని ఇచ్చి రానున్న రోజుల్లో భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటుకు తీవ్రంగా కృషి చేయాలని మీకు అండగా పార్టీ ఉంటుందని వడ్డేపల్లి రాజేశ్వరరావు బాలు యాదవ్ కు కొన్ని సూచనలు చేసి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పర్వతాలు యాదవ్, మాజీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, కార్యదర్శి రాజిరెడ్డి, మురళి,రాజు,రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా కృషి చేయాలి

- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే ఏకైక లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి
- పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి..
- పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**పాలకుర్తి జనవరి 10 (వార్తా ప్రభ)** పాలకుర్తి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో తొర్రూరు ముఖ్యనాయకులతో మండలంలోని, వివిధ గ్రామాపార్టీ అధ్యక్షులతో కలిసి మండల స్థాయి సమీక్షా సమావేశంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డిలు పాల్గొనడం జరిగింది. శుక్రవారం ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించే విధంగా కృషి చేయాలని అన్నారు,పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనే విధంగా కార్యకర్తల ప్రోత్సహించాలని,పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత అందరి పైన ఉందని అన్నారు,కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి తగిన గుర్తింపు ఉంటుందని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అందరూ సమన్వయంతో పని చేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలనీ తెలిపారు,ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకొని వెళ్లి అందరికీ అవగాహన కల్పించాలని కోరారు, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకొని పనిచేయాలని కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నాద్ సీడ్స్ రైతుల ఇంట సిరుల పంట

## అధిక దిగుబడి నిస్తున్న నాద్ సీడ్స్



**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 10 (వార్తాప్రభ)** రైతుల వెంట సిరుల పంటగా నిలుస్తున్న నాద్ సీడ్స్ అధిక దిగుబడి అత్యధిక దిగుబడిలో రైతులకు అపారంగా నిలుస్తూ నాణ్యమైన నమ్మకమైన లాభాలను అందిస్తున్న మిర్చి రకం ఎన్, సి,హెచ్, లెజెండ్ (నాద్ బయో జీన్స్ ఇండియా లిమిటెడ్ వారి లెజెండ్ రకం మిరప విత్తనాలు సంచలనం సృష్టిస్తూ రైతులకు సిరులు పంటగా నిలిచింది సుజాతనగర్ మండలంలోని రాఘవపురం గ్రామంలో డిస్ట్రిబ్యూటర్ బైరు వేణుగోపాల్ రావు ఆధ్వర్యంలో నాద్ బయో జీన్స్ ఇండియా లిమిటెడ్ వారి లెజెండ్ రకం సాగు వ్యవసాయ ప్రదర్శన నిర్వహించారు మండల వ్యాప్తంగా రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆ సంస్థ జనరల్ మేనేజర్ శివప్రసాద్ మేనేజర్ ఉషయ్యలు మాట్లాడుతూ ముదురు ఎరుపు రంగులో అధిక ఘాటు కలిగిన మొక్కల కొమ్మలు దృఢంగా వ్యాపించడం ఈ విత్తనాల లక్షణం అని అన్నారు లెజెండ్ రకం విత్తనాలు వైరస్సులను తట్టుకొని అధిక దిగుబడి ఇస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సాయి లక్ష్మి ఏజెన్సీస్ వారు తదితరులు పాల్గొన్నారు



# గోపికా గీతం

(తిరుప్పావై)

**ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం**

## ఇరవై ఆరవ పాశురం:

"మాలే ! మణివణ్ణా ! మార్గళి నీరాడువాన్
మేలైయార్ శెయ్ వనగళ్ వేణ్డువన కేట్టియేల్
లత్తై యెల్లామ్ నడ్గు మురల్వన
పాలన్న వణ్ణత్తు ఉన్ ప్ఞాశన్నియమే
పోల్వన శ్లళ్, పోయ్ ప్పాడుడై యనవే
శాల ప్పెరుమ్ పఱైయే, పల్లాణ్డిశైప్పారే
కోలవిళక్కే, కొడియే, విదామే
ఆలినిలైయాయ్ ! అరుళేలో రెమ్బావాయ్."

**వివరణ:**ఓ యాదవ కణవా!ప్రళయ కాలమున తమ చిరుపొజ్జ మీద పదునాలుగు లోకాలను దాల్చి, ఆ ఆకుపై పవళించి విశ్వ రక్షణ బాధ్యతను నిర్వర్తించిన ఘనత మీది.మాణిక్య ప్రకాశముతో వెలుగొందు ఓ దివ్య రూపమా!మార్గశీర్షమాసపు పవిత్ర స్నాన ఆచరణకు అనుగ్రహం చేసి,మా పూర్వులు చెప్పిన దైవ అనుష్ఠానములను మాకు మంజూరు చేయండి.భూమి, ఆకాశం, సముద్రాలను దద్దరిల్లజేయగల మీ పాంచజన్య శంఖం,మా ఆరాధనలో పవిత్రతను, భక్తిని ఆవిష్కరిస్తుంది.మహదనందాన్ని ప్రసాదించే పెరుమాళ్ల వాద్యాలు, శాలగ్రమ శంఖాలు, మంగళ దీపాలు, కోలాహలపు ధ్వజ పటాలాలు మాకు ప్రసాదించండి.మీ అనుగ్రహంతో మా ఆత్మాభీష్టాలు నెరవేరి,మీ దివ్య ఆశీర్వాదంతో మా జీవితం పునీతమవుతుంది.

**సందేశం:**ఈ పాశురం భగవంతుని దివ్య రూపం, కార్యచరణలను స్మరించడం,ఆరాధనలో పవిత్రత, భక్తి, విధేయత ప్రాముఖ్యతను తెలియజేస్తుంది.1. భగవంతుని అనుగ్రహంతో భక్తుల కోరికలు నెరవేరుతాయి.2. మంగళశాసనాలు, దైవ సేవా సామగ్రి భక్తిలో ఆధ్యాత్మికతను వృద్ధి చేస్తాయి.3. భగవంతుని అనుగ్రహం జీవితానికి సమగ్ర ఆనందాన్ని, శాంతిని ఇస్తుంది.

**భక్తుల పిలుపు:**"ఓ మణివర్ణా! మా ఆరాధనకు మీ పాంచజన్య శంఖం, మంగళ దీపం, ధ్వజ పటాలను ప్రసాదించండి.మీ దివ్య ఆశీర్వాదంతో మా జీవనాన్ని పునీతం చేయండి."

**ఆండాళ్ తిరువడిగలే శరణం**

రచయిత - వై.ఎస్. యాదవ్,
చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ సునీత రాము యాదవ్





**మల్కాజిగిరి జనవరి 10 (వార్తాప్రభ):** వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా న్యూ మీర్జాలగూడ లోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ వెంకటేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్వామి వారి అనుగ్రహంతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాము యాదవ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి కార్మికులకు దుప్పట్లు పంపిణీ



**మల్కాజిగిరి : జనవరి 10 (వార్తాప్రభ)** మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన సందర్భంగా గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని జె ఎల్ ఎస్ ఎన్ నగర్ లో సత్యనారాయణ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి జిహెచ్ఎంసి కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ బి కే శ్రీనివాస్ డివిజన్ అధ్యక్షులు వైనాల ప్రవీణ్, సంపత్ గౌడ్, రామచందర్, కన్నెమల్ల నాగరాజు, ఫరీద్, పీవీ సత్యనారాయణ, పరమేష్, సాయి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ విద్యార్థి యువగర్జన కరపత్రం విడుదల చేసిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ.

**కూకట్ పల్లి,జనవరి 10(వార్తాప్రభ)**మాదిగలకు తెలంగాణ రాష్ట్రం లో 12% రిజర్వేషన్ కల్పించాలని అదేవిధంగా జిల్లాల వారిగా ఎస్సీ వర్గీకరణ చేయాలని ప్రధాన డిమాండ్ తో మాదిగ విద్యార్థి మరియు మాదిగ సంఘాల ఐకాసా ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2 ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో చేపట్టిన మాదిగ విద్యార్థి యువగర్జన బహిరంగ సభ కరపత్రాన్ని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ నివాసంలో కరపత్రం విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, మాదిగ జాక్ వ్యవస్థాపకులు డా: పిడమర్తి రవి నాయకత్వంలో విజయవంతం చేయాలని మాదిగ జాక్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు చిరుమర్తి రాజు కోరారు.



# అంగరంగ వైభవంగా ఉరుసు మహోత్సవాలు

- రెండోరోజు కులమతాలకతీతంగా తరలివచ్చిన భక్తులు
- వేలాది మంది భక్తులకు లంగర్ ఖానాలో నిత్య అన్నసమారాధన
- బాబాకు చాదర్ ను సమర్పించిన పోలీస్ కమిషనర్



**ఇబ్రహీంపట్నం, జనవరి 10 (వార్తా ప్రభ ప్రతినిధి):-** కొండపల్లి పట్టణంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం హజరత్ సయ్యద్ షా బుఖారి బాబా దర్గా 428వ ఉరుసు మహోత్సవాలు శుక్రవారం రెండో రోజుకు చేరుకున్నాయి. అంగరంగ వైభవంగా జరుగుతున్న ఈ మహోత్సవాలకు కులమతాలకతీతంగా భక్తులు తరలివస్తున్నారు. రెండో రోజు ఉరుసు మహోత్సవానికి అజ్మీర్ దర్గాహ్ పీఠాధిపతి హజ్రత్ సయ్యద్ సుల్తానుల్ హసన్ చిష్తి సాహెబ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా షా బుఖారి బాబా దర్గాలో అజ్మీర్ దర్గాహ్ చాదర్ ను సమర్పించారు. షా బుఖారి బాబా సమాధిలో



నుంచి సమాధానం చెబుతారని, కోరిన కోర్కెలు నెరవేరుతాయన్న విశ్వాసంతో భక్తులు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుంచి విచ్చేస్తున్న మహిళలు, వృద్ధులు, పిల్లలు, దివ్యాంగులు సైతం తమ కోర్కెలు తీర్చమని బాబాకు ప్రార్థనలు చేస్తున్నారు. అలాగే భక్తులు తమ మొక్కుబడులు తీర్చుకుంటున్నారు. ఉరుసు మహోత్సవాలకు విచ్చేస్తున్న వేలాది మంది భక్తులకు ఉరుసు ఉత్సవ కమిటీ చైర్మన్ అల్తాఫ్ బాబా ఆధ్వర్యంలో లంగర్ ఖానా ద్వారా నిత్య అన్నసమారాధన నిర్వహిస్తున్నారు. ఉరుసు ఉత్సవ కమిటీ ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మహోత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇబ్రహీంపట్నం సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు.

**ఇస్లాం సంప్రదాయ పద్ధతిలో పోలీస్ కమిషనర్ కు సత్కారం** ఉరుసు మహోత్సవాల్లో భాగంగా హజరత్ సయ్యద్ షా బుఖారి బాబాకు పోలీస్ శాఖ తరపున ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు శుక్రవారం ప్రత్యేక చాదర్ ను సమర్పించారు. ప్రతిఏటా పోలీస్ శాఖ తరపున బాబాకు చాదర్ సమర్పించడం ఆనవాయితీ. ఉరుసు మహోత్సవాలకు హాజరైన సీపీకి కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. సీపీని గుర్రపు బండిపై మేళతాళాలతో ఊరేగింపుగా దర్గాకు తోడ్కొని వెళ్లారు. ఉరుసు ఉత్సవ కమిటీ చైర్మన్ అల్తాఫ్ బాబా ఇస్లాం సాంప్రదాయ పద్ధతిలో కమిషనర్, ఏడీసీపీలను సన్మానించారు. అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఉరుసు మహోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. కుల మతాలకతీతంగా భక్తులు బాబాను సందర్శించడం మతసామరస్యానికి చిహ్నమని తెలిపారు. ప్రజలందరిపై బాబా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. గంధం సమర్పించే సమయంలో భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక బందోబస్తు నిర్వహించాలని అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులకు సూచించారు. అనంతరం సీపీ అన్న సమారాధనను ప్రారంభించారు. సీపీ వెంట ఏడీసీపీ జి.రామకృష్ణ, పశ్చిమ జోన్ ఏసీపీ దుర్గారావు, ఇబ్రహీంపట్నం సీఐ చంద్రశేఖర్, ముస్లిం మత పెద్దలు ముక్తార్ ఆలీ, యూనిస్, శంషు తదితరులు పాల్గొన్నారు. షా బాఖారి బాబాను ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు కూడా దర్శించుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనకు సాదరంగా స్వాగతం పలికి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

# ఉపాధ్యాయుల వర్క్ లోడ్ 30 పీరియడ్లకు మించరాదు..

● విద్యాహక్కు చట్టానికి లోబడి సెక్షన్ విభజన చేయాలి. ● ప్రతి మోడల్ ప్రైమరీ పాఠశాలలోనూ ప్రాథమిక ప్రధానోపాధ్యాయ పోస్టును వ్యాయామ ఉపాధ్యాయ కోసం కేటాయించాలి. ● ప్రాథమికోన్నత పాఠశాలలను కొనసాగించాలి. ● డైరెక్టర్ తో జరిగిన సమావేశంలో నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి

**విజయవాడ,జనవరి 10 (వార్తాప్రభ) :** ఉపాధ్యాయ సంఘాలతో పాఠశాల డైరెక్టర్ ఈ రోజు జరిపిన సమావేశంలో నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ పక్షాన హాజరైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ మరియు మాగంటి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ 117 జీవోలో పేర్కొన్న విధంగా నే సెక్షన్ సైజు కొనసాగిస్తూ ఉన్నారని కేవలం 9, 10 తరగతిలో సెక్షన్స్ సైజులో 60 నుండి 54 కు మార్చారని కానీ ఆరు ఏడు, ఎనిమిది తరగతిలో మూడో సెక్షన్ లో ఏర్పాటు చేయాలంటే ఇంతకుముందు 79 విద్యార్థులు దాటితే మూడో సెక్షన్ ఏర్పాటు చేసే వాళ్ళని ఇప్పుడు 94 మంది విద్యార్థులు ఉంటే సెక్షన్ కల్పిస్తున్నారని దీని ద్వారా చాలా ఉపాధ్యాయ పోస్టులు మిగులుగా మారే అవకాశం ఉంటుందని ఉపాధ్యాయులు బోధనలో విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించడం కష్టంగా మారుతుందని వివరించారు. గతంలో ఉన్నత పాఠశాలలో బోధించే సబ్జెక్టు ఉపాధ్యాయులకు వారానికి 24 నుండి 32 పిరియడ్లు మాత్రమే ఉండేదని ప్రస్తుతం 36కు మార్చటం పట్ల సంఘం పక్షాన విభేదిస్తున్నామని తెలియజేశారు. ఉపాధ్యాయులపై విపరీతమైన పనిభారం ఉండటం వలన విద్యలో నాణ్యత లోపిస్తుందని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే క్రమంలో ఉపాధ్యాయుల పని భారాన్ని ఇంతకుముందు ఉన్నట్లు 32 పిల్లలకు పరిమితం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రాథమికోన్నత పాఠశాలలో తొలగించటం



భావ్యం కాదని 30 మంది విద్యార్థుల కంటే ఎక్కువ ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలో ఉన్నత పాఠశాలలో అప్ గ్రేడ్ చేయటం పట్ల హార్షం వ్యక్తం చేస్తూ 30 కంటే తక్కువ విద్యార్థులు ప్రాథమికోన్నత పాఠశాలలో ఉంటే ఆ పాఠశాల ఆవాస ప్రాంతంలో 13 సంవత్సరాల లోపు ఉన్న విద్యార్థుల సంఖ్య ను ఆధారంగా చేసుకుని పూర్తిస్థాయి స్టాఫ్ పేపర్ తో రెండు సంవత్సరాలు కొనసాగించాలని అయినప్పటికీ ఆ పాఠశాలలో విద్యార్థులు చేరని పక్షంలో రెండు సంవత్సరాల తదుపరి నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మోడల్ ప్రైమరీ పాఠశాలలో ప ప్రాథమిక ప్రధాన ఉపాధ్యాయ పోస్ట్ ను కేటాయించడం ద్వారా విద్యా నాణ్యత పెరుగుతుందని పర్యవేక్షణ, మధ్యాహ్న భోజనం, అడ్మిషన్లు తదితర బోదనేతర పనులు చూసుకోవటం కు అవకాశం ఉంటుందని కావున ప్రతి మోడల్ ప్రైమరీ పాఠశాలలోనూ ప్రాథమిక ప్రధానోపాధ్యాయ పోస్టులు కేటాయించాలని కోరారు. విద్యార్థులకు శారీరిక మానసిక ఎదుగుదల ప్రపంచ స్థాయిని విద్యార్థులు క్రీడారంగంలో మరింత దేశ రాష్ట్ర ప్రతిష్ట చేయడం కోసం ప్రాథమిక స్థాయిలో వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులు కేటాయించాలని మోడల్ ప్రైమరీ పాఠశాలలో తప్పనిసరిగా ఒక వ్యాయామం ఉపాధ్యాయ పోస్టును కేటాయించాలని కోరారు. ప్రతి గ్రామ, వార్డు సచివాలయం పరిధిలో కనీసం ఒక మోడల్ ప్రైమరీ పాఠశాలను కేటాయించాలన్నారు. ప్రతి ఫౌండేషన్ పాఠశాలలో ఇద్దరు ఎస్జీటీలతో బోధన చేయించాలని రాష్ట్రంలో ఏకోపాధ్యాయ పాస్టర్ లేకుండా చూడాలని కోరారు. బేసిక్ ప్రాథమిక పాఠశాలలో 30 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలకు కనీసం ఇద్దరూ ఎస్జీటీలు 30 నుంచి 40 మంది లోపు విద్యార్థులు ఉన్నట్లయితే కనీసం ముగ్గురు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ పోస్టును కేటాయించాలని కోరారు. 50 మంది విద్యార్థులు ఉన్న ప్రతి ప్రాథమిక పాఠశాలను మోడల్ పాఠశాలలో గుర్తించి ఐదుగురు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులను కేటాయించాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మెమోలో పైన పేర్కొన్న మార్పులు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## చెరుకుమిల్లి గ్రామంలో భూముల రీ సర్వే అవగాహనా ర్యాలీ



**కృత్తివెన్ను,జనవరి 10 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వేకి పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక కాబడిన చెరుకుమిల్లి గ్రామంలో అవగాహన ర్యాలీని నిర్వహించారు దాదాపు 100 సంవత్సరాల తర్వాత జరుగుతున్న ఈ రీ సర్వే రైతులకు అవగాహన కల్పించేందుకు సమావేశం నిర్వహించి కృత్తివెన్ను మండల తాసిల్దార్ సోమేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీని నిర్వహించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సర్వేయర్ స్థానిక వీఆర్వో పంచాయతీ సెక్రటరీ సచివాలయం సిబ్బంది జిల్లా కార్యదర్శి కూనసాని చిన్న నాగుల మీరా పి రాధాకృష్ణ పి రాంబాబు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## అధిక ధరలు వసూలు చేస్తే ఊరుకోం..

● బస్సులను సీజ్ చేస్తాం.. డీటీసీ ఎ మోహన్



**విజయవాడ,జనవరి 10 (వార్తాప్రభ) :** సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రవేటు ట్రావెల్స్ బస్సులు ప్రయాణికుల నుండి అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు మా దృష్టికి వస్తున్నాయని, అటువంటి బస్సులపై కేసులు నమోదు చెయ్యడమే కాకుండా బస్సు లను సీజ్ చెయ్యడం జరుగుతుందని డీటీసీ ఎ మోహన్ తెలిపారు.. స్థానిక బందరు రోడ్డు లోని డీటీసీ కార్యాలయంలో ప్రవేట్ ట్రావెల్స్ యజమానులతో డీటీసీ మోహన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీటీసీ మోహన్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా దూరపు ప్రాంతాల నుండి ప్రయాణికుల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో, దానిని అదనుగా తీసుకొని కొంతమంది ప్రవేటు బస్సు ఆపరేటర్లు ప్రయాణికుల నుండి అధిక ధరలు వసూళ్లు చేస్తున్నట్లు ఎలక్ట్రానిక్ మీడియా మరియు ప్రింట్ మీడియా ద్వారా అనేక కథనాలు వస్తున్నాయని ఆయన తెలిపారు. విజయవాడ కేంద్రంగా హైదరాబాద్, చెన్నై, బెంగళూర్, విశాఖపట్నం ఇలా అనేక దూరప్రాంతలకు ప్రవేట్ బస్సులు వెళ్ళడం జరుగుతున్నాయని, నిర్ణిత ధరలు కన్న ఒక్క రూపాయి కూడా ఎక్కువ వసూళ్ళు చెయ్యవద్దని బస్సు ఆపరేటర్లకు డీటీసీ సూచించారు. లేదంటే మోటార్ వాహనాల చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీటీసీ హెచ్చరించారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 10మంది మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లలతో ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ఈనెల 8వ తారీఖు నుండి ప్రత్యేక బృందాలతో జిల్లాలో పలుచోట్ల తనిఖీలు చేపట్టడం జరిగిందని 20వ తారీఖు వరకు కొనసాగిస్తామని డీటీసీ తెలిపారు. ప్రయాణికుల నిండి ఎక్కువగా చార్జీలు వసూలు చేసినట్లు తెలిస్తే ఆయా బస్సులపై కేసులు నమోదు చెయ్యడమే కాకుండా బస్సులను సీజ్ చేస్తామని ఆయన తెలిపారు. అధిక చార్జీలు వసూలు చేసిన ప్రయాణికులను ఇబ్బంది కలిగించినా కూడా ఆయా బస్సులపై ఈ ఫోన్ నెంబర్ ద్వారా 9154294698 ఫిర్యాదు చెయ్యవచ్చని డీటీసీ మోహన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టీఓలు ఆర్ ప్రవీణ్, వెంకటేశ్వరరావు, ప్రవేట్ బస్సు ఆపరేటర్లు ఉన్నారు.

## ఉత్తరద్వారం దర్శనం ఇచ్చిన శ్రీ గోపయ్య స్వామి సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మ వారు...





భజన చేస్తూ జాగారం చేస్తున్న భక్తులు

**పెనుగంచిప్రోలు, జనవరి 10 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ గోపయ్య స్వామి సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారు దేవస్థానం నందు ముక్కోటి ఏకాదశి సందర్భంగా గురువారం రాత్రి 8.00 గం లకు ఉత్తర ద్వారం నందు భజన జాగరణ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. భజన కార్యక్రమంలో దీక్ష స్వాములు విరివిగా పాల్గొని భజన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ జంగాల శ్రీనివాసరావు గారు ధర్మకర్తల మండల సభ్యులు ఆలయ అధికారులు పాల్గొన్నారు భజన అనంతరం దీక్ష స్వాములకు అల్పాహారం ఏర్పాటు చేయడమైనది. మరియు శుక్రవారం తెల్లవారుజామున ఉదయం గం..4.50 నిమిషములకు పూజ అనంతరం ఉత్తర ద్వార దర్శనం భక్తులకు కల్పించడం అయినది ఈ ఉత్తర ద్వార దర్శనంలో భక్తులు దీక్ష స్వాములు విరివిగా పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

## మండల ఆర్య వైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలిగా కపిలవాయి భగవతి



**హనుమాన్ జంక్షన్,జనవరి 10 (వార్తాప్రభ) :** బాపులపాడు మండల ఆర్య వైశ్య మహిళా అధ్యక్షురాలుగా హనుమాన్ జంక్షన్ కు చెందిన కపిలవాయి భగవతి నియమితులయ్యారు. ఈ మేరకు కృష్ణా జిల్లా ఆర్య వైశ్య మహిళా విభాగం నుండి ఉత్తర్వులు జారీఅయ్యాయి. ఈ సందర్భంగా భగవతి ని పలువురు అభిమానులు అభినందిస్తున్నారు. అలాగే సెక్రెటరీ గా చలువాధి రాజ్యలక్ష్మి, ట్రజరర్ గా కొనకళ్ళ ధనలక్ష్మీ నియమితులయ్యారు.

## విస్తృతంగా సభ్యత నమోదు కార్యక్రమం



**కృత్తివెన్ను,జనవరి 10 (వార్తాప్రభ) :** నిడమర్రు పంచాయతీ పరిధిలో గల బూత్ నంబర్ 205 లో కృత్తివెన్ను మండలం డిసి వైస్ చైర్మన్ బొర్రా ఏడుకొండలు మరియు దాసరి బాల యేసు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఉమ్మడి పార్టీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రంగవల్లుల విజేతలకు మానవత బహుమతులు





**హనుమాన్ జంక్షన్,జనవరి 10 (వార్తాప్రభ) :** సంక్రాంతి పండుగ సందర్భంగా శుక్రవారం మానవతా హనుమాన్ జంక్షన్ వారిచే ముగ్గుల పోటీలు కాకాని కళ్యాణ మండపం ఆవరణలో నిర్వహించారు. సంక్రాంతి సందర్భంగా మహిళల్లో నైపుణ్యమును పెంపొందింప చేయుటకు ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్ మారు బోయిన కోటేశ్వరరావు తెలిపారు. ముఖ్యఅతిథిగా జెడ్ పి టి సి మాజీ సభ్యులు సుంకర సుభాష్ చంద్రబోస్ విచ్చేశారు. ఈ ముగ్గుల పోటీలు న్యాయ నిర్ణయాలుగా డాక్టర్ ఎన్. లలిత కామేశ్వరి , సిద్ధార్థ ప్రిన్సిపాల్ వీరమాచినేని ధనలక్ష్మి వ్యవహరించారు. మొదటి బహుమతి 3,000. కే ప్రత్యూష అప్పనవీడు , రెండవ బహుమతి 2, 000. వి . శశి అన్నపూర్ణ ఆరుగొలను , మూడో బహుమతి 1,000 రూపాయలు ఏ' పావనిశ్రీ అప్పనవీడు, కన్సోలేషన్ బహుమతులు 500 రూపాయల చొప్పున ఇద్దరికీ మానవత సభ్యులు బాణాల నరసింహారావు స్పాన్సర్ చేశారు. వి శ్వేతా యామిని, వి. శాంతి ప్రియ కు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గూడపాటి జయరామచంద్రరావు , కార్యదర్శి పాబోలు గణేష్ బాబు, డైరెక్టర్లు వేగిరెడ్డి సూర్యనారాయణ , కొట్నాని రామచంద్రరావు, ఘంటా సత్యన్నారాయణ, సుబ్బారావు కూరెళ్ళ సుబ్బాచారి, వడ్డి రాజేశ్వరరావు కృష్ణాజిల్లా ట్రెజరర్ జన్యావుల వీర వెంకట సత్యనారాయణ, చెక్కా సుబ్బారావు , దయాల ప్రభాకరరావు, పాల్గొన్నారు.

## ముక్కోటి దేవతల సాక్షాత్కార నమ్మకం ఉత్తర ద్వార దర్శనం



**విస్సన్నపేట,జనవరి 10 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో కలగర, నరసాపురం విస్సన్నపేట తదితర గ్రామాలలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైష్ణవాలయాలు తెల్లవారుజామున నుండి పోటెత్తాయి. వైకుంఠ ఏకాదశి రోజున శ్రీ మహావిష్ణువు స్వామిని ఉత్తర ద్వారం నుండి దర్శించుకోవాలి అని చాలామంది తానే తొలి దర్శనం చేసుకోవాలి అని ఆరాటపడటం సహజంగా ఉంటుంది. వైకుంఠం తలుపులు తెలుసుకొని ఈ ముక్కోటి ఏకాదశి పర్వదినాన శ్రీహరి ముక్కోటి దేవతలతో భూలోకానికి వచ్చి భక్తులకు దర్శనం ఇవ్వటం జరుగుతుంది అనే నమ్మకం పూర్వీకుల నుండి తరతరాలుగా వినిపిస్తుంది.పురాణాల ప్రకారం ఒకప్పుడు రాక్షసుల హింసను భరించలేక దేవతలందరూ కలిసి ఉత్తర ద్వారం నుండి ప్రవేశించి శ్రీ మహా విష్ణుమూర్తి ని దర్శించుకుని తమ గోడును వెల్లబోసుకున్నారని అప్పుడు మహా విష్ణువు అనుగ్రహించి రాక్షసుల బాధ నుండి విముక్తి కలిగించారని అందుకే ఉత్తర ద్వారా దర్శనం చేసుకుంటే తమను వెంటాడుతున్న ప్రతి సమస్య కు చక్కని పరిష్కారం దొరుకుతోందనే నమ్మకం శాస్త్రాల ద్వారా వేద పండితులు తెలియజేస్తున్నారు. కలగర గ్రామంలో శ్రీ గోదాదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలోనూ నరసాపురం శ్రీ సూర్య లక్ష్మీనారాయణ స్వామివారి ఆలయంలోనూ విస్సన్నపేట బస్టాండ్ సెంటర్ సత్తుపల్లి రోడ్డు లోని ఆంజనేయ స్వాముల ఆలయాలలోను నాలుగు రోడ్ల కూడలి నందు రామాలయంలోనూ భక్తులు వేకువజామునే వైకుంఠ వాసునికి పురోహితులు పూజలు నిర్వహించి ఉత్తర ద్వార దర్శనం కొరకు వేసి ఉన్న భక్తులకు హారతి ఇవ్వడం జరిగింది. హారతి అందుకున్న భక్తులు ఏకాదశి పర్వదినాన గుడిలో తొలి అడుగు వేయడం జరిగింది. నరసాపురం గ్రామంలో శ్రీ సూర్య లక్ష్మీనారాయణ దేవాలయ ధర్మకర్త ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షుడు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు దంపతులు, కలగర గ్రామంలో గ్రామ సర్పంచ్ దేశి రెడ్డి రమ భర్త దేశి రెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ లో ఆలయ చైర్మన్ రంగా దిలీప్ దంపతులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## విద్యా బాల మందిర్ లో సంక్రాంతి సంబరాలు



**అమలాపురం,జనవరి 10 (వార్తాప్రభ) :**డా బి ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట విద్యా బాల మందిర్ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. పాఠశాల అంతా ముగ్గులు గొబ్బెమ్మలతో అలంకరించారు. విద్యార్థులు అందరూ చక్కగా సంప్రదాయ దుస్తులు ధరించి పాఠశాల ప్రాంగణానికి అందం తీసుకు వచ్చారు. విద్యార్థినిలు కోలాటం ప్రదర్శించి ఆకట్టుకున్నారు. బసవన్నల ఆటలతో అందరూ ఎంతో ఆనందించారు.పాఠశాల కరస్పాండెంట్ అనురాధ పండుగ విశిష్టత గురించి వివరించారు. విద్యార్థులు అందరికీ సంప్రదాయ స్వీట్ పెట్టారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొన్నారు.

## శ్రీమన్నారాయణుడి సేవలో ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్



**కోడూరు, జనవరి 10 (వార్తాప్రభ) :** అభినవ మేల్కోటగా పేరు గాంచిన ఉల్లిపాలెం శ్రీ గోదా రాజ్యలక్ష్మి సమేత శ్రీమన్నారాయణ స్వామి దేవాలయాన్ని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ దంపతులు దర్శించారు. శుక్రవారం ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా ఆలయం వద్ద ఏర్పాటుచేసిన ఉత్తరద్వార దర్శనం ద్వారా స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరితో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ దంపతులు పాల్గొని స్వామివారిని దర్శించారు.

## సంఘమూడిలో మినీ గోకులంను ప్రారంభించిన ఎమ్మెల్యే కాగిత



**కృత్తివెన్ను,జనవరి 10 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకముగా తలపెట్టిన మినీగోకులాల షెడ్లను మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఏర్పాటు చేస్తున్న విషయం విధితమే ఇందులో భాగంగా శుక్రవారం నాడు ఉదయం పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కృత్తివెన్ను మండలం సీతనపల్లి పంచాయతీ పరిధిలో గల సంఘముడి గ్రామంలో మినీ గోకులాన్ని అట్టహాసంగా ప్రారంభించారు ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలలలో సంక్షేమ పథకాలు అమలుపరచి ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ పెడన నియోజకవర్గంలో 275 మినీ గోకులాలను లబ్ధిదారులకు మంజూరు చేయడం జరిగిందనీ వీటి యొక్క వ్యయము 6 కోట్ల 23 లక్షల రూపాయలు కాగా దీనిలో లబ్ధిదారుని వాటా 10% మిగిలిన 90 శాతం ప్రభుత్వం భరిస్తూ రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఈ షెడ్లను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఈ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోంది అని అదేవిధంగా రానున్న రోజుల్లో ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను ఒక్కొక్కటిగా పూర్తిగా నెరవేర్చడం జరుగుతుందని కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఒడుగు తులసిరావు మండల ప్రధాన కార్యదర్శి పిన్నింటి రత్తయ్య కోమాళ్ళపూడి నీటి సంఘం అధ్యక్షులు కూనసాని శ్రీను జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పాశం నాగమల్లేశ్వరరావు చెన్నకేశవ గ్రామ పార్టీ అధ్యక్షులు కూనసాని శ్రీనివాసరావు నడకుదుటి ఆంజనేయులు మరియు మండల స్థాయి కూటమి నాయకులు పాల్గొన్నారు

## కోడిపందేలు నిర్వహించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం

● తహశీల్దార్ అబ్దుల్ దరియా ● కోడిపందేలను అడ్డుకునేందుకు గ్రామాలలో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు



**మైలవరం,జనవరి 10 (వార్తాప్రభ) :** కోడిపందేలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని, ఉల్లంఘించిన వారిపై ఎంతటి వారైనా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ అబ్దుల్ దరియా హెచ్చరించారు.ఎన్టీఆర్ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలో కోడిపందేలు నిర్వహించకుండా తీసుకోవాల్సిన చర్యలపై శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సమన్వయ శాఖల అధికారులతో అబ్దుల్ దరియా మండల లెవెల్ కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మైలవరం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి, ఎక్కడా కోడి పందేలు నిర్వహించకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.మండలం లో ఎక్కడైనా కోడి పందేలు నిర్వహించి నా, పాల్గొన్నా వారిపై సెక్షన్ 10- ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్ 1974 మరియు సెక్షన్ 34- జంతుహింస నివారణ చట్టం 1960ల ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రజలకు తెలియజే యాలని సమన్వయ శాఖల అధికారుల ను ఆదేశించారు.ఈ సమావేశంలో రెవిన్యూ, పోలీసు శాఖ,ఎంపిడివో,పశు సంవర్దక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పాడిరైతుల సంక్షేమాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది



**కోడూరు, జనవరి 10 (వార్తాప్రభ) :** పాడిరైతుల సంక్షేమాభివృద్ధికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. శుక్రవారం కోడూరు మండల పరిధిలోని హరిపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన మినీ గోకులం షెడ్లను ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. గత వైసీపీ పరిపాలనలో గోకులం షెడ్లను పూర్తిగా విస్మరించిందన్నారు. గ్రామాల్లో పశుపోషణ, కోళ్లు, గొర్రెలు, మేకలు పెంపకానికి మెరుగైన వసతి కల్పిస్తూ, పెంపకందార్లను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన యువ నాయకులు మండలి వెంకట్రామ్, పిసి చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఎంపీడీవో సుధా ప్రవీణ్, గ్రామ సర్పంచ్ వెర్రి పావని, స్థానిక పార్టీ నేతలు మర్రి గంగయ్య, కోట రాంబాబు, తాతా పోతురాజు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భోగి సంక్రాంతి విశిష్టత అవగాహన



**విస్సన్నపేట,జనవరి 10 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో శ్రీ సిద్ధార్థ విద్యాసంస్థలందు బాలబాలికలకు భోగి సంక్రాంతి పండుగ విశిష్టత గురించి చిన్నారులకు అవగాహన కల్పించారు. రంగవల్లులు భోగి మంటలు గంగిరెద్దులు, హరిదాసుల రాకపోకలు అరిసెలు చక్రాలు తదితరాలు తయారీ భోగినాడు భోగిపళ్ళ స్నానాల పట్ల అవగాహన తదితరాల గురించి ప్రతి విద్యార్థినికి శుక్రవారం తెలియజేశారు. ఈ సంక్రాంతి సంబరాలలో శ్రీ సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత మేడా మోహనరావు డైరెక్టర్లు శ్రీహర్ష దీప్తి ప్రిన్సిపాల్ రమణకుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# చివరి భూములకూ సాగునీరందించటమే లక్ష్యం కావాలి..

- చల్లపల్లి డిసి చైర్మన్ నిడమానూరి దిలీప్ కుమార్.
- చల్లపల్లి డిస్ట్రిబ్యూటరీ కమిటీ సమావేశం.



**చల్లపల్లి : అవనిగడ్డ,జనవరి 10 (వార్తాప్రభ) :** సాగునీటి కోసం రైతులు ఇబ్బందులు పడకుండా సమన్వయంతో పనిచేస్తూ కాలువ చివరి భూములవరకూ సాగునీర ందించటమే లక్ష్యంగా అందరూ కలిసి పనిచేయాలని చల్లపల్లి డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ నిడమానూరి దిలీప్ కుమార్ కోరారు. చల్లపల్లి జలవనరులశాఖ కార్యాలయంలో చల్లపల్లి డిస్ట్రిబ్యూటరీ కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా డీసీ చైర్మన్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం నీటిసంఘాల ఎన్నికలు నిర్వహించటం ద్వారా సాగునీటి రంగానికి ప్రాధాన్యతను కల్పించిందన్నారు. ఇరిగేషన్, డ్రైనేజీ శాఖలను సమన్వయం చేసుకుంటూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా నీటిసంఘాలు కృషిచేయాలన్నారు. నీటిసంఘాల ప్రతినిధులు, అధికారులు ఇటీవల సాగునీటిసంఘాల వారీగా కాలువలపై పర్యటించి చేపట్టాల్సిన పనులను గుర్తించగా ఆయా మరమ్మత్తుల గురించి సమావేశంలో చర్చించి ప్రణాళిక రూపొందించారు. చల్లపల్లి డీసీలోని 11 సంఘాల పరిధిలో 35 పనులు రూ.12.30కోట్లతో చేపట్టాలని అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు అధికారులు తెలిపారు. ఇరిగేషన్ డీఈ పి.వెంకటేశ్వరరావు, ఏఈలు వి.రామ్ కుమార్, పి. రవితేజ, డ్రైనేజీ శాఖ చల్లపల్లి డీఈ జె.బాబూనాయక్, బందరు డీఈ కిరణ్ బాబు, ఏఈలు పి.చిరంజీవి, నజ్మారాణిలు మాట్లాడుతూ వారి పరిధిలో చేపట్టాల్సిన పనులు, సమస్యలపై నీటిసంఘాల అధ్యక్షులతో చర్చించారు. డీసీ వైస్ చైర్మన్ చిల్లా సీతారామయ్య, నీటిసంఘాల అధ్యక్షులు గొరిపర్తి సుబ్బారావు, మత్తి నాగమల్లేశ్వరరావు, నూకల నరేష్ కుమార్, చలమలశెట్టి వెంకట రమణారావు, కేసన రమేష్, గంజాల శ్రీరాములు, వేములపల్లి పిచ్చేశ్వరరావు, గొర్రెపాటి దుర్గానాగేశ్వరరావు, భోగిరెడ్డి సాంబశివరావు, ఇరిగేషన్, డ్రెయినేజీ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వక్రమార్గము నుండి మంచి మార్గానికి నడిపించే కథా చిత్రం - డైరెక్టర్ బివి రత్నం



**విస్సన్నపేట,జనవరి 10 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో తెల్లదేవరపల్లి దొరల కుటుంబాలకు సంబంధించిన పురాతన భవనాలలో వందేమాతరం చిత్రాన్ని నాటి సమకాలీన రాజకీయ సామాజిక పరిస్థితులకు ప్రతిబింబంగా చిత్రీకరిస్తున్నట్లు డైరెక్టర్ బివి రత్నం మీడియా సమావేశంలో తెలియజేశారు. వక్రమార్గంలో ఉన్న స్నేహితుని ఒక లెక్చరర్ మాటలకు స్పందించి మిగిలిన స్నేహితులు తీసుకువచ్చిన మార్పుతో దాస్ అనే చెడు మార్గంలో నడిచే మిత్రుడు పరిపక్వత చెంది మంచి మార్గంలో అడుగు పెట్టే ఒక లైను అంశాన్ని కూడా పొందుపరిచినట్లు ఆయన చెప్పారు. స్నేహబంధం ఎంతో పవిత్రమైందని స్నేహం అనే వజ్రాయుధంతో పాలును నీరును వేరు చేసే హంస వలె చెడు మార్గంలో నడుస్తున్న మిత్రుని సన్మార్గంలోకి తీసుకొచ్చేందుకు పడే తపన, మరోవైపు పల్లె ప్రాంతాలలో రాజకీయాలలో కక్షలు కార్పణ్యాలు రూపుమాపే లక్ష్యంగా కథాంశంలో పొందుపరచడం జరిగిందన్నారు. షూటింగ్ సమయంలో తెల్లదేవరపల్లి గ్రామ ప్రజలు సహకారం మరువలేనిది మరపురానిది మహోన్నతమైనది అని ఆయన చెప్పారు. ఇప్పటికి మూడు పార్ట్లు చిత్రీకరణ పూర్తయిందని ఆయన తెలియజేశారు.

# శ్రీ వాసవి క్షేత్రంలో ఉత్తర ద్వారా దర్శన పూజ





**పెడన,జనవరి 10 (వార్తాప్రభ) :** పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రములోని శ్రీ పద్మావతి అలివేలుమంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయం నందు నిర్వహిస్తున్న ధనుర్మాస మహోత్సవ ములలో భాగంగా వైకుంఠ ఏకాదశి సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న మంజులత ప్రధాన కార్యదర్శి కేటీ మురళీకృష్ణ ప్రసన్న లక్ష్మి, చిలకల శ్రీనివాస్ రామలక్ష్మి, ఆలపాటి ఆనంద విటల్ ధనలక్ష్మి, జల్లూరి సుధాకర్ నిర్మల దేవి దంపతులచే ఉదయం ఐదు గంటలకు ఉత్తర ద్వార దర్శన పూజ శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి 21 రకముల ద్రవ్యములతో అభిషేకములు, ప్రత్యేక పూజలను శ్రీ వాసవి క్షేత్రము ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పెడన పట్టణ ఆర్యవై శ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భముగా విజయవాడకు చెందిన ఘనపాటి నవీన్ 15 మంది రుత్వికులు నిర్వహించిన సుదర్శన హోమం, శ్రీ స్వామి వారికి లక్ష తులసీ దళ అర్చన కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య దంపతులు పాల్గొని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వేకువజాము నుండి అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ స్వామివారిని దర్శించుకున్న భక్తులకు పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు తమ్మన వెంకట సుబ్బారావు కార్యదర్శిలు జవాజి నాగు, కోడూరు రమేష్ మండల ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కొత్త ఫణిభూషణరావు అధ్యక్షులు దేసు శ్రీనివాస్ సభ్యులు బూరగడ్డ భాస్కర్ గుర్రం నారాయణ పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు తమ్మన లక్ష్మి తాయారు గౌరవ అధ్యక్షురాలు కొమ్మూరి సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# హరితహారం వల్లనే శారీరిక మానసిక ఆరోగ్యం సాధ్యం



**కోడూరు,జనవరి 10 (వార్తాప్రభ) :** హరితహారం వల్ల శారీరక,మానసిక ఆరోగ్యం సాధ్యమవుతుందని కోడూరు మండల ఎంపీడీవో సుధా ప్రవీణ్ అన్నారు. శుక్రవారం కోడూరు అవనిగడ్డ ప్రధాన రహదారి వెంబడి కోడూరు గ్రామపంచాయతీ సర్పంచ్ వెన్నా షైనీ, కార్యదర్శి బండే శేషగిరిరావు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. పచ్చదనం వల్ల శీతలీకరణ ప్రభావాలను ప్రేరేపించడానికి అవకాశాలను అందిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు హరితహారం కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి యాదవరెడ్డి సత్యనారాయణ,విద్యుత్ శాఖ డి ఈ ఈ నడకుదిటి సుబ్రహ్మణ్యం, ఏపీవో రవి కుమార్, మాజీ జెడ్పిటిసి బండే శ్రీనివాసరావు ఇంకొల్లు మురళి సచివాలయాల సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా వెంకటేశ్వర స్వామి వైభవం, విష్ణు సహస్రనామ పారాయణం



**మల్కాజిగిరి,జనవరి 10 (వార్తాప్రభ) :** ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆనంద్ బాగ్ బృందావన్ గార్డెన్స్ లో శ్రీ వెంకటేశ్వర స్వామి వైభవోత్సవం లో భాగంగా సుప్రభాత సేవ తోమాల సేవ అర్చన సాయంత్రం స్వామివారి కళ్యాణం డోలోత్సవం పవళింపు సేవ కార్యక్రమాలు జరిగాయి. సుమారు 3000 మంది భక్తులు సామూహికంగా విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన పుష్పగిరి పీఠాధిపతి అభినవోద్దండ విద్యా శంకర భారతి స్వామి తన అనుగ్రహాన్ని భక్తులకు వినిపించారు. విష్ణు సహస్రనామ పారాయణం ప్రాసస్త్య గురించి తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు, కార్పొరేటర్లు శ్రవణ్, గున్నాల సునీత యాదవ్ ,మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, మంజుల గౌడ్, ఏసీపీ జగన్, ఇన్స్పెక్టర్లు సత్యనారాయణ ,జగదీశ్వర్ రావు ,మండలి రాధాకృష్ణ యాదవ్, విజయ్ కుమార్ దుర్గారాం తదితరులు పాల్గొన్నారు. దర్శనం శర్మ వ్యాఖ్యాతగా కార్యక్రమాన్ని నిర్వహించారు.

# వీ.కే.ఆర్ & వీ.ఎన్.బి ఇంజినీరింగ్ కళాశాలలో కనుల పండుగగా సంక్రాంతి సంబరాలు





**గుడివాడ,జనవరి 10 (వార్తాప్రభ) :** వీ.కే.ఆర్ అండ్ వీ.ఎన్.బి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రువారం సంక్రాంతి సంబరాలను విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణలో ఉత్సాహంగా జరుపుకున్నారు. పండుగ వాతావరణాన్ని తలపించే విధంగా అలంకరించిన గంగిరెద్దు, భోగి మంటలు, భోగి పళ్ళు, చెరకు గడలు, పాల పొంగులతో రంగు రంగుల మట్టి కుండలు, సిరి మువ్వలతో ప్రతిధ్వనించే గంటల సవ్వడి, హరిదాసుల వస్త్ర ధారణలో విద్యార్థుల సందడి, గొబ్బెమ్మల చుట్టూ తిరుగుతూ గొబ్బి పాటలు పాడే బాలికలు, పట్టు పంచెలలో పండగ నాటి గ్రామీణ రైతులను తలపించే బాలురు, ఆకాశాన్ని తాకుతున్నాయా అనిపించి అబ్బురపరిచే గాలిపటాల పోటీ నడుమ వందలాది విద్యార్థులు అమితానందంతో సంక్రాంతి సంబరాలను జరుపుకున్నారు. దీనిలో భాగంగా 8 నోరూరించే సాంప్రదాయ పిండివంటల స్టాళ్లను విద్యార్థులు ఏర్పాటు చేశారు. బాలికలు కళాశాల ప్రాంగణాన్ని 18 రంగవల్లులతో తీర్చిదిద్దారు. ఈ సంబరాలలో కళాశాల సెక్రటరీ మరియు కరెస్పాండెంట్ వేములపల్లి కోదండరామయ్య, డైరెక్టర్ బి.కళ్యాణ్ కుమార్, ప్రిన్సిపాల్ డా. ఎస్.హెచ్.వి.ప్రసాదరావు, డీన్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్సీ క్లబ్ ఆఫ్ గుడివాడ ప్రగతి ఆధ్వర్యంలో అన్నదానం..



**గుడివాడ,జనవరి 10 (వార్తాప్రభ) :** లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు లయన్ మెల్విన్ జోన్స్ జన్మదినోత్సవం (జనవరి 13) సందర్భముగా జిల్లా గవర్నర్ లయన్ గద్దె శేషగిరి పిలుపు మేరకు లయన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ప్రగతి ఆధ్వర్యములో 13వ తేదీ వరకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించడానికి ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా శుక్రవారం 10వ రోజు క్లబ్బు సీనియర్ సభ్యులు, జిల్లా అదనపు కార్యదర్శి సనక సుబ్బారావుల సహకారముతో గుడివాడ –పార్కు పక్కన గల అన్నా క్యాంటీన్ వద్ద సుమారు 300 మందికి అన్న ప్రసాద వితరణ రాష్ట్ర ఆర్య వైశ్య సంఘం కార్పోరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్ మరియు రాష్ట్ర కళింగ సంగ కార్పొ రేషన్ డైరక్టర్ నాగరాజుల చేతులమీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడు నల్లారి శేషగిరిరావు, సెక్రటరీ అన్నే నవీన్, సనక సుబ్బారావు, ఎం. వీరశేఖర్, ఆర్. వేణు బాబు, కృష్ణంరాజు, మాదాల సురేష్, వల్లభనేని శ్రీనివాసరావు, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ యుగంలో వ్యతిగత బ్రాండింగ్.. ప్రాముఖ్యత



**గుడివాడ,జనవరి 10 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో ఎం.బి.ఎ. డిపార్టుమెంటు ఆధ్వర్యంలో డిజిటల్ యుగంలో వ్యతిగత బ్రాండింగ్ మరియు దాని ప్రాముఖ్యత అనే అంశం మీద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిధి ఉపన్యాసకులుగా విచ్చేసిన కె.ఎల్. బిజినెస్ స్కూల్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి. మధులత ప్రసంగిస్తూ ప్రస్తుత కాలములో బ్రాండ్ మేనేజ్ మెంట్ అనేది చాలా ప్రాముఖ్యత కలిగివున్నదని, ప్రపంచములో అనేకమైన బ్రాండెడ్ వస్తువులు వినియోగదారులకు అందుబాటులో వున్నాయని కావున విద్యార్ధిని, విద్యార్థులు బ్రాండెడ్ వస్తువుల మీద అవగాహన పెంచుకోవాలని తెలియజేసారు. అలాగే బ్రాండ్ గుర్తింపు, బ్రాండ్ యొక్క నిర్వచనాలు, బ్రాండ్ పై సామాజిక మాధ్యమాల ప్రభావం, గురించి విద్యార్ధిని, విద్యార్థులకు వివరించారు. ఈ కార్య క్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్, కళాశాల ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె. ప్రసాద్, కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె.ఎస్. అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్. పద్మజ, ఎం.బి.ఎ. డిపార్టుమెంటు విభాగాధిపతి డాక్టర్ ఎం.బి.సువర్చల, ఎం.బి.ఎ. అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ద్వారకా సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రిలో పండ్లు పంపిణీ..



**గుడివాడ,జనవరి 10 (వార్తాప్రభ) :** శుక్రవారం వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా మా సంఘం సభ్యురాలు జాయింట్ సెక్రటరీ శివ పార్వతి తల్లిదండ్రులు పండలలేని సత్యవతమ్మ అర్జునరావు పుణ్య దంపతుల జ్ఞాపకార్థం.. వారి ఆత్మ శాంతించాలని ఆశిస్తూ గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ నందు 150 మందికి పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఇందిరా గారు పాల్గొని సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ దండమూడి సీతారామస్వామి, వైస్ ప్రెసిడెంట్ మరీదు శ్రీనివాసరావు, జాయింట్ సెక్రెటరీ శివ పార్వతి, కోశాధికారి లక్ష్మి, కార్యవర్గ సభ్యురాలు నాగేశ్వరమ్మ, అరుణ జన్య ఎస్ వెంకటలక్ష్మి, కోట సుబ్రహ్మణ్యం, శరత్ ఇతర సభ్యులు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.



కాపు సేవా సమితి, గుడివాడ పూర్వ అధ్యక్షుడు నల్లగంచు రాంబాబు గారి పుట్టినరోజు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణం లోని పలువురు కాపు సంఘ నాయకులు రాంబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఎంతో అట్టహసంగా రాంబాబు జన్మదిన కేక్ను కట్ చేసారు. ఈ సందర్భంగా రాంబాబు భవిష్యత్తులో మరింత ఉన్నతస్థాయికి ఎదగాలనీ వారందరూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సుంకర గాంధీ, సాయన గాంధీ, దారపురెడ్డి మణి, అత్మూరి మల్లేశరరావు, వెంపల అప్పారావు, ఎం సత్యనారాయణ, మెకానిక్ మధు, వీర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.
–గుడివాడ,జనవరి 10 (వార్తాప్రభ) :

# మానవతా సేవా సంస్థ, గుడివాడ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు..

- ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు పంపిణీ..



**గుడివాడ,జనవరి 10 (వార్తాప్రభ) :** శుక్రవారం కె.టి.ఆర్ ఉమెన్స్ కాలేజీ లో జరిగిన ముగ్గుల పోటీలో (రంగోలీ) ప్రథమ బహుమతి డి.సుజిత, ద్వితీయ బహుమతి డి.ధనలక్ష్మి, తృతీయ బహుమతి సి.హెచ్ దివ్య లు కైవశం చేసుకున్నారు. ఈ పోటీలో పాల్గొన్న 17 మందికీ కూడ మన మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకములను, మెమెంటోలను బహుకరించారు. ఈ కార్యక్రమానికి కాలేజీ యాజమాన్యం సహకరించారు. ఉమ్మడి క్రష్ణాజిల్లా అధ్యక్షురాలు దండమూడి జయలక్ష్మి, గుడివాడ మానవతాశాఖ కార్యదర్శి నందమూరి పద్మజ, ఉమెన్స్ కాలెజి కరస్పాండెన్స్ నిర్మల లు న్యాయనిర్ణేతలుగా మార్కులు వేశారు. గుడివాడ మానవతాశాఖ చైర్మన్ పిన్నమనేని వేణుగోపాలరావు, కార్యవర్గసభ్యులు రాధాకృష్ణ, మానవతాసభ్యులు రాధ బ్రహ్మయ్య లు, కాలేజి ప్రిన్సిపాల్ సుష్మ, మిగతా స్టాఫ్ అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఊరు పేరు చెప్పండి.. ఓటర్ల నిరసన ప్రదర్శన..



**గుడివాడ,జనవరి 10 (వార్తాప్రభ) :** మేముగాని, మా ఇళ్ళుగాని ఏ గ్రామపంచాయతీ పరిధిలో వస్తాయో సదరు ప్రభుత్వ అధికారులు స్పష్టం చేయాలనీ గుడ్ల వల్లేరు మండల పరిధిలోని పలువురు ఓటర్లు విజ్ఞప్తి చేస్తున్నారు.. నియోజకవర్గ పరిధిలోని గుడ్లవల్లేరు గ్రామం పక్కన మామిడి కోళ్ల రోడ్డులో సుమారుగా పది కరెంటు స్తంభాలకు లైట్లు వేయవలసి ఉన్న క్రమంలో, దీని గురించి గుడ్లవల్లేరు పంచాయతీ ఆఫీస్ లో అడిగితే కవుతారం పంచాయతీ ఆఫీస్ లో అడగమని, కవుతారం పంచాయతీ ఆఫీస్ లో అడిగితే గుడ్లవల్లేరు పంచాయతీ ఆఫీస్ లో అడగమని చెబుతున్నారు. అధికారుల తీరువల్ల కనీస మౌళిక వసతులు కరువవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో నిజానికి మేము గాని, మా ఇళ్ళు గాని, మా కరెంటు స్తంభాలు గాని, ఏ గ్రామానికి చెందుతాయి అనేది దయచేసి అధికారులు చెప్పవలసి ఉందని వారు వాపోతున్నారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ రాజు, నీలం జ్యోతి, కే వరలక్ష్మి, శ్యామల, పుష్పవతి, సలీం, రెహమాన్ శ్రీనివాసరావు, కోటేశ్వరావు, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# 10 మంది జూదరుల అరెస్టు



**గుడివాడ,జనవరి 10 (వార్తాప్రభ) :** పట్టణంలోని బహిరంగ ప్రదేశంలో జూదం ఆడు తున్న 10 మందిని గురువారం అరెస్టు చేశామని గుడివాడ వన్ టౌన్ సీఐ కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. చెంచుపేటలో బహిరంగ ప్రదేశంలో కొందరు వ్యక్తులు జూదం ఆడుతున్నారని వచ్చిన సమాచారం మేరకు సీఐ శ్రీనివాస్ సిబ్బందితో దాడి చేసి 10 మందిని అరెస్టు చేసి వారి నుంచి రూ.5,400 నగదు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసులు నమోదు చేసి కోర్టుకు తరలిస్తున్నట్లు తెలిపారు.

**49 మంది బైండోవర్.. :** సంక్రాంతి పురస్కరించుకొని కోడి పందేలు, జూదాలు నివారించేందుకు వీలుగా పాత నేరస్థులు 49 మందిని తహసీల్దారు కోర్టులో బైండోవర్ చేసినట్లు తాలూకా ఎస్ఐ ఎన్.చంటిబాబు తెలిపారు.

# స్మార్టు మీటర్లు వద్దంటూ సీపిఎం ధర్నా!



**గుడివాడ,జనవరి 10 (వార్తాప్రభ) :** పెంచిన విద్యుత్తు చార్జీలు రద్దు చేయాలని డిమాండు చేస్తూ సీ పి ఎం ఆధ్వర్యంలో స్థానిక బేతవోలు కామాక్షమ్మ గుడి, కార్మిక నగర్ సెంటర్ల లలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గుడివాడ పార్టీ పట్టణ కార్యదర్శి ఆర్ సీ పి రెడ్డి మాట్లాడుతూ సామాన్యులపై ట్రూ అప్ చార్జీల పేరిట వేలాది రూపాయల కరెంటు బిల్లులు వసూలు చేయటం దారుణ మన్నారు. ఈ క్రమంలో స్మార్టు మీటర్లు వద్దని, అదానీ తో చేసుకున్న అన్నిరకాల ఒప్పందాలను రద్దు చెయ్యాలని పార్టీ నాయకులు డిమాండు చేసారు. ఈకార్య కార్యక్రమం లో సీ పి ఎం కార్యకర్తలు రేపాని కొండ, చల్లా రాంబాబు, ఎల్. సురేంద్ర, ఏ. విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**కాకినాడ, జనవరి 10 (వార్తాప్రభ) :** ఐసిడిఎస్ కాకినాడ అర్బన్ ప్రాజెక్ట్ దుమ్ములపేట సెక్టర్ కోడ్ నెంబర్ 52 అంగన్వాడి సెంటర్ లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ అర్బన్ ప్రాజెక్ట్ సిడిపిఓ జ్యోతి పాల్గొని చిన్నారులకు , తల్లులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలకు విలువనిస్తూ భావితరాలకు సంక్రాంతి విశిష్టతను అందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. చిన్నారులకు సంక్రాంతి పర్వదినం కోసం వివరించి స్వయంగా వంటకాలు చేసి అందరికీ పంపిణీ చేశారు. చిన్నారుల సంప్రదాయ వస్త్రధారణతో కూడిన పలు వేషధారనలు, భోగి పళ్ళు, గాలిపటాలు ఎగురేయించడం అందర్నీ ఆకట్టుకున్నాయి. అదేవిధంగా చిన్నారుల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దుమ్ములపేట సెక్టార్ సూపర్వైజర్ దయామని, అంగన్వాడీ టీచర్లు లక్ష్మీ జయసుధ, కృష్ణకుమారి, భవాని, అపర్ణ, జయినా బేగం, వసంత తదితరులు పాల్గొన్నారు.

# దానశీలి కనుమూరి సూర్యనారాయణ రాజు మరణం తీరని లోటు



**హనుమాన్ జంక్షన్,జనవరి 10 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ లోని ప్రసిద్ధ శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయం అభివృద్ధికి ముఖ్య కారకులు, ఈ ప్రాంత ప్రముఖులు కనుమూరి సూర్యనారాయణ రాజు ( 89 ) శుక్రవారం విశాఖపట్నంలో అస్వస్థతకు గురై మరణించారు. ట్రాన్స్ పోర్ట్ రంగంలో రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే తనకంటూ ఒక ప్రత్యేకను సంతరించుకొని హనుమాన్ జంక్షన్ కు గుర్తింపు తెచ్చారు. అనేక గుప్త దానాలు చేసిన మహోన్నత వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి చిన్నరాజు గారు. వీరికి 5 కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. విశాఖపట్నం లో తన కుమారుడు నివాసం లో జరుగుతున్న ప్రతేక హోమాల్లో పాల్గొన్న సూర్యనారాయణ రాజు అస్వస్థతకు గురికావడంతో ప్రైవేట్ హాస్పిటల్ లో చేర్పించారు. శుక్రవారం సాయంత్రం కన్ను మూశారు. శనివారం 10 గంటలకు హనుమాన్ జంక్షన్ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188